నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 26, డిసెంబర్ 2023 | 16 పేజీలు




# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

నీటిపారుదలశాఖ,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి




16లో...



## శాంతి, సహనానికి ప్రతీక

# క్రిస్మస్

- ఘనంగా క్రిస్మస్ సంబరాలు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రార్థనలు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట జిల్లాలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. కేకలను కట్ చేశారు. క్రైస్తవులకు ముఖ్యమైన, అతి పెద్ద పండుగ కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు క్రిస్మస్ సంబరాల్లో పాల్గొని కేక్‌లు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. చర్చిలన్నీ క్రైస్తవుల ప్రార్థనలతో నిండిపోయాయి. జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొని ఏసుక్రీస్తు కృపకు

2వ పేజీలో...



# ప్రజా పాలన ప్రక్రియ ప్రారంభం

- గ్రామ సందర్శన షెడ్యూల్ ఖరారు
- రోజుకు రెండు గ్రామాల్లో గ్రామ సభలు
- ఐదు పథకాలకు ధరఖాస్తుల స్వీకరణ
- నాలుగు మాసాలకొకసారి కార్యక్రమ నిర్వహణ
- నేడు అధికారుల బృందాలకు శిక్షణ

అధికారులతో టీమ్‌ల ఏర్పాటు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు నాలుగు మాసాలకొకసారి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఈ నెల 28 నుండి వచ్చే జనవరి 6 వరకు రోజుకు రెండు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించేందుకు కార్యచరణను రూపొందిస్తున్నారు. వివిధశాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలను సందర్శించి గ్రామసభల్లో ధరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రారంభించారు. సోమవారం అధికారుల బృందాల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. నోడల్ అధికారులతో కలెక్టర్లు, సమావేశాలను నిర్వహించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించారు.

2వ పేజీలో...

# నిడమనూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

వేరువేరు ఘటనల్లో ఆరుగురు మృతి

చనిపోయిన వ్యక్తిని చూడబోయి మరో నలుగురు







నిడమనూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడు సమీపంలో మిర్యాలగూడ, దేవరకొండ 167 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం తెల్లవారు జామున ఘోరా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వేంపాడు స్టేజీ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, పార్వతీపురం స్టేజీ సమీపంలో జరిగిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మృతులంతా బంధువులే కాగా వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు ఉండడం బాధాకరం. దట్టమైన మంచుకారణంగా ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ అదుపు తప్పి టాటా ఏసీ వాహనాన్ని ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.



వివరాలు 2 లో..

# నిడమనూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం








మొదటి పేజీ తరువాయి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నిడమనూరు మండలం పార్వతీపురం స్టేజీ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం మల్లేవానిగుంటతండాకు చెందిన రమావత్ శివనాయక్ (19) అనే యువకుడు మిర్యాలగూడ నుంచి బైక్‌పై సోమవారం రాత్రి 10 గంటల సమయంలో తన స్వగ్రామానికి బయలుదేరాడు. అదే సమయంలో మార్గమధ్యంలోని నిడమనూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన బలుగూరి సైదులు (60) అనే వ్యక్తి రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతున్నాడు. అదే సమయంలో బైక్‌పై వస్తున్న రమావత్ శివ మంచు కారణంగా రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న బలుగూరి సైదులు కనిపించకపోవడంతో అతన్ని బైక్‌తో ఢీకొట్టాడు. దీంతో రమావత్ శివనాయక్ అక్కడికక్కడే మృతి చెందగా, బలుగూరి సైదులు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం అతన్ని అస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న రమావత్ శివనాయక్ కుటుంబ సభ్యులు పెద్దవూర మండలం నీమానాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్యాతండా, మల్లెవానికుంటతండాకు చెందిన అరుగురు కలిసి తెల్లవారుజామున టాటా ఏసీ అటోలో సంఘటన స్థలానికి బయలుదేరారు. మార్గమధ్యంలో నిడమనూరు మండలం పార్వతీపురం స్టేజీ సమీపంలోకి రాగానే అదే సమయంలో మిర్యాలగూడ నుంచి హాలియా వైపు వస్తున్న అయిల్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న టాటా ఏసీని ఢీకొట్టింది. దీంతో టాటా ఏసీలో ఉన్న రమావత్ గణ్య (40), నాగరాజు (28), రమావత్ పాండు (40), రమావత్ బుజ్జి (38) నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని స్థానిక అస్పత్రికి తరలించారు. నలుగురు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిని పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు పెద్దవూర మండలం పుల్యాతండా, మల్లెవానికుంటతండా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోవడంతో అ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. గిరిజనుల రోధనలు మిన్నంటాయి. పోలీసులు ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అస్పత్రికి తరలించారు. నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్


మొదటి పేజీ తరువాయి



100 సంవత్సరాల చరిత్ర కలిగిన మఠంపల్లి శుభవార్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు క్రిస్టియన్ కమ్యూనిటీ భవనన్ని. క్రైస్తవ స్మశానవాటికలను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. క్రైస్తవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కేక్ కట్ చేశారు. ప్రార్ధనలో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు చర్చిలలో ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ప్రార్ధనల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుబాకాంక్షలు తెలిపారు. మూడవసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శాంతి, సహనాలకు ప్రతీక క్రిస్మస్ అని మహోన్నత క్షమాగుణ సంపన్నుడు ఏసుక్రీస్తు అని, త్యాగం, క్షమాగుణం, ఓర్పులే ఆయన భోదనలన్నారు. ఏసుక్రీస్తు భోదనలు ఆచరణీయమని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిలు జిల్లా కేంద్రంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్‌లు కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు అని, పాపుల నుండి రక్షించేందుకు ఆయన జన్మించారని, క్రీస్తు పుట్టుకకు చరిత్ర ఉందన్నారు. తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల్లో కూడా క్రిస్మస్ పర్వదిన వేడుకలు క్రైస్తవులు ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




## ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని పొద్దుటూరిక గ్రామానికి చెందిన వంపు చందయ్య అనారోగ్యంతో ఆసుపత్రి పాలు కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన రూ.2లక్షల ఎల్ఓసీ చెక్‌ను వైద్య ఖర్చుల నిమిత్తం సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారునికి కుటంబ సభ్యులకు అందించారు.

## ప్రజా పాలన ప్రక్రియ ప్రారంభం



మొదటి పేజీ తరువాయి

మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపిడివోల ఆధ్వర్యంలో రెండు టీమ్‌లను ఏర్పాటు చేసి ఒక్కొక్క టీమ్ రోజు రెండు గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుంది. గ్రామాల వారీగా విలేజ్ షెడ్యూల్‌ను తయారు చేసి కలెక్టర్, పంచాయితీరాజ్ కమషనర్ కార్యాలయానికి పంపారు. అక్కడి నుండి ఆమోదానికి ఉత్తరులు జారీ కాగానే గ్రామాల వారీ షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించనున్నారు. నేడు అధికారుల బృందాలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నెల 26, 27 తేదీలలో జిల్లా ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ నెల 28న గ్రామాలు, మున్సిపాలిటీల్లో గ్రామసభలు ప్రారంభమవుతాయి. ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు మాత్రమే ధరఖాస్తులను స్వీకరించనున్నారు. తహసీల్దార్, ఎంపిడివోలతో పాటు ఎంపీవో, మండల వ్యవసాయశాఖ అధికారి, పసరఫరాలు, వైద్యాధికారి, మండల విద్యాశాఖ అధికారి, ట్రాన్స్‌కో ఏఈ, గ్రామపంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో సందర్శించి గ్రామసభల్లో ధరఖాసు_లను స్వీకరించనున్నారు. ధరఖాస్తు ఫారాలను ఇంటికి ఒకటి చొప్పున ఉచితంగా అందజేయనున్నారు. ఈ మేరకు గ్రామాల్లో టాం టాం వేయించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 27న నాటికి ధరఖాస్తు ఫారాలు ఆయా గ్రామాలక, మున్సిపాలిటీలకు పంపించి పంపిణ చేయాల్సి ఉంటుంది. గ్రామ సభల్లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ధరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన భాద్యత అధికారులపై ఉంది. నియోజకవర్గ స్థాయిలో నోడల్ అధికారులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. గ్రామసభ ప్రారంభించే ముందు ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించాలి. మహిళలు, పురుషులకు వేర్వేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించాలి. స్వీకరించిన ధరఖాస్తులన్నీ టీమ్ లీడర్ ఆధీనంలో ఉంటాయి. ధరఖాస్తులన్నీ డిజిటలైజేషన్ చేస్తారు. ధరఖాస్తుల వెరిఫికేషన్ చేసిన అనంతరం అర్హులైన లబ్దిదారుల జాబితాలను ప్రకటించనున్నారు. ఈ పథకాలన్నింటికి రేషన్ కార్డులు తప్పనిసరగా జత చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31, 2024, జనవరి 1న గ్రామ సభలు నిర్వహించరు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. నల్లగొండ జిల్లాకు ఇంచార్జిగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ప్రభుత్వం నియమించి ంది. జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఈ నెల 27లోపు సమావేశాలను పూర్తి చేసుకోవాలి. ధరఖాస్తుదారులు ముందుగానే ధరఖాస్తులను నింపుకుని గ్రామసభలకు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అధికారుల బృందాలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. ధరఖాస్తు ఫారాల్లో చూపించిన కాలమ్స్, జత చేయాల్సిన ప్రతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని అధికారులు చూసుకోవాల్సి ఉంటుంది. ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ బ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ రాహుల్‌హుగ్దే, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, వెంకటరెడ్డిలతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక రూపొందించామన్నారు. మైనర్ గ్రామపంచాయితీల్లో నాలుగు కౌంటర్లు, మద్యస్త గ్రామాల్లో 8 కౌంటర్లు, మేజర్ గ్రామపంచాయితీల్లో 12 కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అదికారులను ఆదేశించారు. గ్రామసభల వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రజాపాలనకు సంబంధించి వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ముద్రించాలని ధికారులను ఆదేశించారు. హెల్త కాయంపులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా భాగస్వామ్యమై ప్రజాపాలన కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

*రామన్నపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*
మండలంలో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి నకిరేకంటి మొగులయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మనం అంజయ్య పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చారకొండ మల్లికార్జునచారి బిజేవైఎం మండల అధ్యక్షులు అక్కినేపల్లి సైదులు, కిసాన్ మోర్చా అద్యక్షులు బండ మధుకర్‌రెడ్డి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకల్ సుదర్శన్ నాయకులు ముత్యాల స్వామి అంతటి వెంకటేష్, ముగ్గు నరసింహ,బట్ట రమేష్, నోముల శ్రీనివాస్, గోపగోని ధర్మరాజు, బైరబోయిన రమేష్, కాలేరు రామకృష్ణ, దావనూరి అజయ్,నోముల సుదర్శన్, నకిరేకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరీ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డిలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్మస్ కేకులను కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్యగౌడ్, కాసుల ఆంజనేయులు, పంజాల వెంకటేశం, కాసుల శంకర్ తదితరులున్నారు. అదే విధంగా కొండమడుగులో నిర్వహించిన క్రిస్మిస్ వేడుకల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, కార్యదర్శి కేతావత్ అలివేలు, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, భువనగిరి స్వామి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఎండి.అఫ్రోజ్ అలీ, శివ, బాబు, శ్రీనివాస్, భాస్కర్, పంజాల రమేష్, పాండు తదితరులున్నారు.

# అను ధర్మశాస్త్ర ప్రతుల దగ్ధం

*చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషించే మనుధర్మ శాస్త్రమును యువత దగ్ధం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కెవిపిఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మండల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ, సిఐటియు నాయకులు ఏళ్ళ మారయ్య, సిలివేరు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను, గంగారపు గణేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట లింగయ్య,స్వామి, బిక్షం, కూనూరు శంకర్, నాగిళ్ళ నరేష్,నర్సింహ్మా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



క్రిస్మస్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కన్వెంట్ చర్చిలో కేక్‌కట్ చేసి క్రిస్మస్ వేడుకలను మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బెల్లిసత్తయ్య, మరియు చర్చి ఫాదర్ సామెల్,పందిరి రాజు, శ్రీను, సాంబయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో సోమవారం క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లివింగ్ గాడ్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వ హించారు. చెడుపై మంచి సాధించిన విజయమే క్రీస్తు బోధనా అన్నారు. అదే విధంగా స్థానిక 8వ వార్డులోని ప్రేయర్ హౌస్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మున్సిపల్ చైర్మన్ రాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సిఐ దేవేందర్, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, ఫాదర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*
భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి 99వ జయంతి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో వాజ్‌పాయి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయి లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు రామనగోని శంకరయ్య, ఊడుగు వెంకటేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, పోలోజు శ్రీధర్‌బాబు, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, చీకూరి వెంకటేశం, ఎర్ర గణేష్, బండారు మహేందర్‌రెడ్డి, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, మహేశ్వర్‌రెడ్డి, దుర్గయ్య, గణేష్, శివకుమార్, మల్లేశం, నర్సిరెడ్డి తదితరులున్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

*చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



బిజెపి చిట్యాల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పాల రవి, సుంచుశ్రీను, మంద వంశీ, పాల శివ, మేడి దశరథ, పోకల రాహుల్, సిద్దు, ఓంకార్ తదితరులు ఉన్నారు.

# పాపయ్యకు ఘన నివాళులు

*చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ తండ్రి రుద్రవరం పాపయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దిశదన కర్మ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగస్వామి కుటుంబాన్నీ పరామర్శించారు. వేముల ఎల్లన్న, ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, గట్టు మల్లయ్య, ఎర్రసాని గోపాల్, గాదె లింగస్వామి, రుద్రవరం బాబు, మేడి శంకర్, రుద్రవరం రవీందర్, రుద్రవరం శ్రీకాంత్, గంగాపురం లింగస్వామి, తదితరులు ఉన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి 1వ వార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్‌బాబు చేరిక

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్‌బాబు సోమవారం రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన కౌన్సిలర్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగ సందర్భంగా చిట్యాలలో సోమవారం నాడు క్రైస్తవ సోదరులకు సిపిఎం జిల్లా కమిటి సభ్యులు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సియోను నగర్ చర్చి పాస్టర్ రేచల్,రాజేంద్రప్రసాద్, పోకల గాబ్రియేల్, యేసు, సిపిఎం నాయకులు ఐతరాజు యాదయ్య, ఏళ్ళ మార య్య, పెర్కా శంకరయ్య, సిఐటియు నాయకులు గోదుమగడ్డ మల్లారెడ్డి, బోడ శ్రీను, మహేష్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా వాజ్‌పేయి 99వ జయంతి

*కోదాడ రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతిని సోమవారం కోదాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. బిజెపి సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కనగాల వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధికి వాజ్‌పేయి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాస్, యరగాని రాధాకృష్ణ, దేవరశెట్టి సత్యనారాయణ, ఎరగాని కళావతి, ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలోని 15వ వార్డులో మున్సిపాలిటీ పారిశుద్య కార్మికులకు వాజ్‌పేయి జయంతి సందర్బంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబీ కన్వీనర్ నారాయణ, వంగవేటి శ్రీనివాస్‌రావు, శశిధర్, వంగాల పిచ్చయ్య, మునగాల శ్రీనివాస్, శెట్టి శిరీష, హారతి తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్టు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



స్థానిక నయానగర్‌లోని ఫాస్టర్ రెవరెండ్ యేసయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్ఞానులకు జ్ఞాని అని ఆయన మన హృదయంలోనే నివసిస్తాడని, సహోదర ప్రేమ, క్షమాపణ గుణం, ఆదరించే మనసు, స్వస్తపరిచే వైద్యునిగా పాపుల రక్షకునిగా ఈ లోకంలో పవిత్రుడిగా జన్మించాడని ఆయన ప్రేమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ మెంబర్ వంటపాక జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, బానోతు జగ్గునాయక్, జాన్ సోంపు, నాగేశ్వరరావు, సెల్వరాజు, శ్రీనివాస్, మోజస్, కళ్యాణ్, మౌనిక, మేరమ్మ, శారా రాంబాబు, సీత, భాగ్యశ్రీ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం అభినందనీయం

*కోదాడ రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



గత 10 ఏళ్లుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అభినందనీయమని భారస రాష్ట్ర నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. సోమవార ం వారి మనవడు సంతోష్ సాత్విక్, సింధుల పుత్రుడు నాగ ఉమా యశ్వన్ జన్మదినం సందర్బంగా వారి సతీమణి రాయపూడి స్వరాజ్యలక్ష్మితో కలిసి కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ స్థలంలో గల సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గాలి శ్రీనివాస్‌నాయుడు నిత్యం 500 మంది స్వాములకు గత పది సంవత్సరాలుగా అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. వారికి అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి కిట్టు, కంచుకొమ్ముల శంకర్, సీతారాంసింగ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడకు చేరుకున్న అయోధ్య అక్షింతలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

అయోధ్యలో వచ్చే నెల 22న జరిగే రామ మందిరం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి పూజించిన అక్షింతలు కోదాడ చేరుకోవడంతో ఘన స్వాగతం పలికారు. ట్రస్టు నిర్వాహకులు కోదాడ నియోజకవర్గం లోని గ్రామాల్లో గల ఆలయాలకు పంపారు. అంతకు ముందు మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్ నుండి రామాలయం వరకు భక్తులు ఊరేగింపుగా అక్షింతలు ఉన్న కలశాలను తలపై పెట్టుకుని శ్రీరామ నామస్మరణతో పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కోదాడ అసెంబ్లీ కన్వీనర్ దండాల సీతారామిరెడ్డి, శ్రీధర్, డాక్టర్ సైదేశ్వర్‌రావు, శర్మ, ఒరుగంటి కిట్టు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఎన్నారై రవి ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

*అనంతగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని పాలవరం గ్రామంలో పేదరికంలో మగ్గుతున్న కుటుంబంతో పాటు అనారోగ్యంతో భాదపడుతున్న కుటు ంబానికి ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి అండగా నిలిచారు. భాదిత కుటుంబాలకు ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ తరపున 25 కెజిల బియ్యం ప్యాకెట్‌తో పాటు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. వేరే దేశంలో ఉద్యోగం చేస్తూ పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐ రవి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జి నరేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి

*మునగాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతిని సోమవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, బత్తుల కిరణ్, దున్నా సతీష్, చౌదరి, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ సంకల్ప్ యాత్ర

*మునగాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



ండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ కార క్రమంలో భాగంగా ఆరోగ్య, పోస్టల్, గ్యాస్ ఏజెన్సీల ఆధ్వర్యంలో 2014 నుండి కే ంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంల బ్యాంకు మేనేజర్, నాయకులు వేమూరి సత్యనారాయణ, కనగాల నారాయణ, భద్రంరాజు కృష్ణప్రసాద్, కొదుమూరి రామకృష్ణ, సర్పంచ కారింగుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ బ్యాటరీల చోరీ

*మునగాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గడ్డం అనిల్, సిరికొండ వీరయ్యలకు చెందిన ట్రాక్టర్లు పొలం దుక్కి దున్నారు. తిరిగి పొలం దున్నే అవసరం ఉండడంతో రాత్రి అక్కడే ఉంచి రావడంతో గమనించిన గుర్తు తెలియని వ్యకు_్తలు బ్యాటరీల చోరీకి పాల్పడి రెండు ట్రాక్టర్ల బ్యాటరీలను చోరీ చేశారు. ఈ బ్యాటరీ విలువ సుమారు ఒక్కొక్కటి రూ. 8 వేలు ఉంటుందని భాదితులు తెలిపారు. అసలే కాలువ నీరు రాక బావులు, బోర్లపై ఆధారపడి కొద్ది మొత్తంలో దున్నుతున్న నేపథ్యంలో ట్రాక్టర్ అక్కడ పెట్టడంతో ఇటీవ కాలంలో ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీకి గుర ఇబ్బందులకుగ ఉరవుతున్నట్లు భాదితులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు భాదితులు తెలిపారు.

**కనకదుర్గ ఆలయంలో చోరీ:**

మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీకి పాల్పడినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 65వ నెంబర్ జాతీయ పక్కనే నివాసాల మధ్యనే ఉన్న ఆలయంలో చోరీకి పాల్పడిన దుండగలు హుండీలోని నగదును అపహరించి హుండీని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ఈ ఆలయంలో చోరీకి పాల్పడి హుండీలోని నగదును చోరీ చేసినట్ల తెలిపారు. తిరిగి ఇదే క్రమంలో దొంగతనానికి పాలపడినట్లు తెలిపారు. ఆలయంలో చోరీ పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా క్రైస్తవులు జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. వేకువజామున చర్చిల్లో ప్రార్ధనలు చేసి కేకులు కట్ చేశారు. కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఫాస్టర్లు క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి సుదినమని ఆయన జీవితం మానవా ళికి గొప్ప సందేశమన్నారు. చరిత్ర ఆధారాలకు ఆయన పుట్టుకే ప్రామాణి కంగా నిలిచిందన్నారు. ప్రేమ, కరుణ, దయ, జాలి కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. నడిగూడెం, రామాపురం, తెల్ల బెల్లి, రత్నవరం, వల్లాపురం, సిరిపురం, రామచంద్రాపురం, వేణు గోపాల పురం, బృందావనపురం తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు చాకి రాల గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ టీసీ బాణాల కవిత నాగరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య తదితరులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నడిగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త** :మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడివో సయ్యద్ ఇమాం తెలిపారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. జడ్పీటీసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆయా శాఖల నివేదికలతో అధికారులు సమావేశానికి రావాలన్నారు.

## శాంతి, కరుణ, ప్రేమ, సేవ అన్న క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం

### యేసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, డిసెంబర్ 25,(ప్రభాతవార్త):**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేతేపల్లి మండల కేంద్రంలోని రాయపురం చర్చిలో నిర్వహించిన వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలి అన్న క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు బాటలో నడిస్తే ఈ ప్రపంచంలో మోసాలు,పాపాలు ఉండవని, యుద్ధాలకు ఆస్కారం లేదని అన్నారు. అన్ని మతాల సారం మానవత్వమే అన్ని మతాలకు దేవుడు ఒక్కడే అన్న యేసుక్రీస్తు ప్రభోధం అన్ని ఆయన అన్నారు.



## సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మృతి

**గరిడేపల్లి,డిసెంబర్ 25 (ప్రభాతవార్త**



మండలకేంద్రమైన గరిడేపల్లిలో సీనియర్ సిపిఎం నాయకులు మోత్కూరు వెంకటేశ్వర్లు (70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గరిడేపల్లి గ్రామ పంచాయతీకి రెండుసార్లు వార్డు సభ్యులుగా, గ్రామశాఖ అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన మృతి పట్ల మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు అనంతు ప్రకాశ్ , నాయకులు నీలా రామమూర్తి సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు వెంకటేశ్వర్లు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఎఫ్‌సిఐ కార్మిక నాయకులు నర్సింహారావు, కోలిపా క సతీష్, ధనమూర్తి, వెంకన్న, రాములు, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు

**చిట్యాల, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):**

రెండు ప్రభుత్వం ఇద్దరు యువకులు గాయపడ్డ సంఘటన చిట్యాల చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి కామినేని డెంటల్ కాలేజికి చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థులు యశస్వి, సాయి తేజలు మోటార్ సైకిల్ పై భువనగిరి నుండి నార్కెట్‌పల్లికి వస్తుండగా మార్గమధ్యలో భువనగిరి రోడ్డులో గల శ్రీ బాలనరసింహా స్వామి గుడి దగ్గరకు వచ్చే సరికి, తిరుపతి నుండి ఆలేరుకు వెళ్తున్న కియా కారు నెంబర్ టిఎస్30జె8510 గల కారు డ్రైవర్ తన కారును అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టగా తన కారును బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని





# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మునగాల, డిసెంబర్ 25 (ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా క్రైస్తవులు జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. వేకువజామున చర్చిల్లో ప్రార్థనలు చేసి కేకులు కట్ చేశారు. కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఫాస్టర్లు క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి సుదినమని ఆయన జీవితం మానవాళికి గొప్ప సందేశమన్నారు. మండల పరిధిలోని బరాఖత్‌గూడెం పెనియేలు పెంతెకోస్తు సొసైటీ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రవి చర్చిలో పేద మహిళలకు 30 చీరెలు క్రిస్మస్ కానుకగా



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దేవుని గొప్పతనం గురించి అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పెనయేలు పెంతకోస్తు వ్యవస్థాపకులు డాక్టర్ సుదర్శనం, కోటేష్, ముత్తయ్య, సామేలు, శ్రీకాంత్, వెంకన్న, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 25,(ప్రభాతవార్త):**



మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను, సుపరిపాలన దినోత్సవ వేడుకలను చిట్యాల మండలం గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అటల్ బిహారి వాజ్‌పేయి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ బూత్ అధ్యక్షులు నర్సింగ్ వెంకటేష్, గరిషె లింగస్వామి, నాయకులు చెన్నోజు సాయికిరణ్ చారి, గరిషె ఎల్లయ్య, పావని వాసుదేవ్, బుస్సు నర్సింహ,బొడిగె అంజయ్య, బొడిగె యాదయ్య, రెడపాక సురేష్, గంజి నర్సింహ్మ, మైల్ల పరమేష్, నీల నర్సింహ,బింగి నవీన్, బండ నవీన్, బొడిగె మహేష్, గరిషె అరవింద్, ఉమ్మెంతలకోటి, బుంగ రాజేందర్,ఆవుల స్వామిగిరి, బాతరాజు మధు, ఆవుల సురేష్, ఆవుల మహేష్, బుంగ వంశీచరణ్,సూర్య ప్రకాశ్, ప్రవీణ్, మణి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్పేయి సేవలు మరువలేనివి

**-శివర్ల రమేష్**

**చింతపల్లి ప్రభాతవార్త:**



భారతరత్న అటల్ బిహారీ వాజపేయి దేశ అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేనిదని బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ కొనియాడారు. వాజ్పేయి 99వ జయంతి వేడుకల సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటాలకు సోమవారం ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఉంటే ఉంటాం పోతేపోతాం పోయేముందు దేశానికి ఇంత మంచే చేసి పోతాం అంటు మాలో స్ఫూర్తి నింపిన కవిత మూర్తి, భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి మహనుభావుని ఆశయాలకు అనుగుణంగా అందరు ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, బిజెపి సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, ఎండీ.జాంగిర్, మాసనీ సైదులు, బొడ్డు మహేష్, నూనె లక్ష్మయ్య, రాపర్తి సతీష్, శివర్ల నగేష్, గడ్డి మహేందర్, బినమోని లింగం, రాము తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎల్ఎ రాష్ట్ర కోశాధికారిగా పిడమర్తి ఉపేందర్

**కోదాడ రూరల్, డిసెంబర్ 25 (ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ అధ్యాపకుల సంఘం కోశాధికారిగా మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి ఉపేందర్ సోమవారం ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనం నుండి కష్టపడి చదివి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. గ్రామంలో రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా పిడమర్తి గాంధీ, పిడమర్తి రాంబాబు, శ్రీను, నాగరాజు, సంజీవ్, గాంధీ, సతీష్, లక్ష్మయ్య, రోశయ్య, ప్రసాద్, నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుకను మాయం చేస్తున్న వారిపై చర్యలేవి....?

**-బజారు మల్లికార్జున్**

**చింతపల్లి ప్రభాతవార్త:**





చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో మన ఊరు మన బడి మన ప్రభుత్వం పథకంలో భాగంగా నూతన పాఠశాల భవనాల నిర్మాణం కోసం అప్పట్లో రెవెన్యూ అధికారుల అనుమతులతో కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇసుకను డంప్ చేయడం జరిగిందని, అట్టి ఇసుకను కొందరు వారి స్వలాభం కోసం విక్రయిస్తున్నారని బీజేపీ నాయకులు బజారు మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటినుమండి ఇప్పటి వరకు పాఠశాల భవన నిర్మాణం పునః ప్రారంభం కానందున పాఠశాల నుండి ఇసుకను మాయం చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**కేతేపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాచకొండ గోపి ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి నిర్వహించి గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషంట్లకు బ్రెడ్ పాకెట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, మాజీ మండల అధ్యక్షులు చెరుకు రోశయ్య, తాదోజు నర్సింహ్మ, మహిళా మోర్చా అధ్యక్షులు సమ్మెట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నేడే స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రతి నెల నిర్వహించే మాస కాళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నేడు నిర్వహిచనున్నట్లు , అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి మరియు ఆలయ మేనేజర్ ఏ.నాగిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.కళ్యాణోత్సవంలో పాల్గొనే వారు ఆలయ అధికారులను సంప్రదించాలని అదేవిధంగా పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించాలని కోరారు.కార్యక్రమానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం హాజరుకానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**సుదర్శన హోమము :–** శ్రీ స్వామి వారి దివ్య క్షేత్రంలో ప్రతి నెల రోహిణీ నక్షత్రమును పురస్కరించుకుని నిర్వహించే సుదర్శన హోమము సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించిన



హోమము ఆద్యంతం ఎంతో ఆధ్యాత్మికతతో భక్తులను మనసులను భక్తి పారవశ్యంతో ముంచేసింది. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , రాజేశ్వరి దేవి దంపతులు, మేనేజర్ ఏ.నాగిరెడ్డి, అర్చకులు, అనేక ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు

### ... రక్తదాన శిభిరం ఏర్పాటు

*దేవరకొండ,25 డిసెంబర్,ప్రభాతవార్త:*



భారత మాజి ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు దేవరకొండ పట్టణంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరకొండ బిజెపి పట్టణ శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహాతో కలిసి భారత రత్న మాజి ప్రధాని వాజ్పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పేయి దేశ ప్రజలకు అనేక రకాలుగా సేవలందించి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. భారతీయ జనతాపార్టీ సిద్ధాంతం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ ,అంత్యోదయ లక్ష్యం వైపు కార్యకర్తలను నడిపించా రని, సమాజానికి విలువలతో కూడిన రాజకీయం అందిం చిన వ్యక్తి అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ , పట్టణాధ్యక్షుడు గుండాల అంజయ్య, క్యాంపు చైర్మన్ సొనగంటి రవిప్రసాద్, కో చైర్మన్ ఇడం రవికుమార్, లైన్స్ క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ గాజుల రాజేష్, చీదెల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుద్దేటి జంగయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారోజు పద్మ, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు నారాయణదాసు, చండీశ్వర్, గంజి హరి,నీలా ఇందిరా , అప్పం అజయ్, శిరమోని మహేష్, భరత్‌గౌడ్, మహేష్, పాల్గొన్నారు.

## హిందువులకు ఎంతో ముఖ్యమైన ఘట్టానికి చెరువలో...

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

దేశంలోని ప్రతి హిందువు ఎంతో గర్వపడే మహత్తర ఘట్టానికి ప్రపంచంలోని అందరూ హిందువుల ఎంతో భక్తితో ఎదురు చూస్తున్నారని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ, నార్కట్‌పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు అన్నారు.ఆదివారం అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతలు నార్కట్‌పల్లికి చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి మారుమూల పల్లెలోని హిందువులకు ఈ అక్షింతలు చేరే విధంగా ట్రస్ట్ వారు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ అక్షింతలను జనవరి 1 నుండి 15 వరకు ప్రతి ఇంటికి చేరునట్లు చూస్తున్నారని తిలిపారు.ప్రతి ఒక్కరూ ఈ అక్షింతలను వారి ఇంటికి చేరగానే




వాటిని దేవుడి వద్ద ఉంచి జనవరి 22న హిదువుల చిరకాల వాంఛ అయిన రామజన్మభూమి అయోధ్యలో "శ్రీ రామశిల ప్రతిష్ట" రోజున ఇంటి పెద్ద ఇంట్లో వారి శిరస్సు పై చల్లుతూ "శ్రీరామజయరామ జయ జయ రామ" అని భజన చేయాలని కోరారు.కార్యక్రమంలో మైత్రి మెడికల్ నగేశ్, స్వామి, పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి తోడ్పడాలి - మండల నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల ప్రజల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు మండల నాయకులు బింగి కొడయ్య, సిద్దగోని స్వామి గౌడ్, బోయిని మహేశ్, కార్తీక్ తదితరులు.సోమవారం కోమటి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆయనతో మాట్లాడుతూ మండల ప్రజల సంక్షేమానికి అవసరమైన నిధులను సమకూర్చాలని కోరారు.

## ముద్ద శంభులింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో గుట్టపై ఇటీవలి వెలుగులోకి వచ్చిన స్వయంభువు ముద్ద శంభులింగేశ్వర స్వామిని దర్శించుకోడానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.సోమవారం సందర్భంగా భక్తుల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకములు నిర్వహించారు ప్రత్యేక పూజార్చనలు చేశారు. స్వయంభువుగా వెలసిన స్వామి అందరికి మంచి చేస్తాడనే నమ్మకంతో భక్తులు స్వామి వారిని కొలుచుకుంటున్నారు.



## క్రిస్‌మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

*దేవరకొండ,25,డిసెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణం లో ఉన్న ఎంబి జాయిన్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకలలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సోదర సోదరీమణలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ భావాన్ని , సేవా తత్పరతను , క్షమా గుణాన్ని బోధిం చిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండుగ అన్నారు. క్రిస్టియన్ సోదరులందరికీ శుభం చేకూరాలని,ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జానుయాదవ్, టిపిసిసి సభ్యుడు జాల నరసింహారెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, శిరందాస్ కృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, కొర్ర రామ్‌సింగ్ నాయక్, సైదులు , అమర్, కర్ణాకర్, వెంకట్, వివిఆర్, తదితరులు పాల్గొన్నారు.

## కీతవారిగూడెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


*గరిడేపల్లి,డిసెంబర్ 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కీతవారిగూడెం,వెలిదండ గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కీతవారిగూడెంలోని మూడు చర్చ్‌లలో మండల మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ చాంద్‌మియ పాల్గొని కేక్ కట్ చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఏసుక్రీస్తు దీవెనలు అందరికి అందించాలని, ఆయన మార్గం అనుసరణీయమని తెలిపారు. వెలిదండలో వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సంస్థ అధ్యక్షులు పాస్టర్ జెజె సామ్యూల్ నిర వ్యహణలో చేపట్టారు. ఈసందర్భంగా ఆయన క్రిస్మస్ సందేశం అందించారు. అంతేకాక కేక్ కట్‌చేసి, క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. మండలంలోని పెనుయేలు సంఘాల నుంచి వచ్చిన చిన్న పిల్లలు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో సు ధాకర్,సీవెల్‌పాల్, వీరస్వామి, పురుషోత్తం, ఇమ్మానియేలు, రాజు, నాగరాజు, జయమ్మ,గ్లోరి ,లుకా తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్షికోత్సవ సభకు తరలివెళ్లిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం

*చండూరు,25,డిసెంబర్,ప్రభాతవార్త:*




సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 17 వార్షికోత్సవం సందర్భంగా సోమవారం చండూరు మండలానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యులు పెద్ద ఎత్తున నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే వార్షికోత్సవ మహాసభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు మాట్లాడుతూ తమను గ్రామీణ వైద్యులగా గుర్తించి ప్రభుత్వ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమానికి వెళ్లినవారిలో గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు , ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ,మండల అధ్యక్షుడు డాక్టర్ దొంతూరి సాయిలు, డాక్టర్ పోలగిని రమేష్, డాక్టర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడినడ, బొమ్మకంటి సైదులు, డాక్టర్ షేక్ బసురుద్దిన్, వేంపాటి రవి,తదితరులు ఉన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

త్రిపురారం,25,డిసెంబర్,(ప్రభాతవార్త):




లోక రక్షకుడైన ఏసుప్రభువు జన్మదిన వేడుక సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను సోమవారం మండల కేంద్రంతోపాటు పెద్ద దేవులపల్లి, బాబాసాయిపేట, అప్పలమ్మగూడెం, హర్యతండా ,తదితర గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని రంగురంగుల విద్యుత్ దీపాలతో, నక్షత్రాలతో కూడిన ప్రత్యేకంగా అలంకరించిన ప్రార్థనామందిరాలలో క్రైస్తవ సోదరులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొని పాపులను రక్షించేందుకు తన రక్తం చిందించి సిలువ వేయబడిన ఏసుప్రభువు అందరికీ దేవుడన్నారు. పరిశుద్ధాత్మతతో పాపులను నరక కూపంనుండి విడిపించి ముక్తి మార్గం ప్రసాదించే పరలోక దేవుడని స్తుతించారు. క్రైస్తవ సోదరులందరూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పాస్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు కానుకలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, చిలుముల శీను, శివ, తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## ఆర్టీసీ బస్సు, బైక్‌ను ఢీ కొట్టిన లారీ

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):

అతివేగంగా వస్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆగిన ఆర్టీసీ బస్సును ఢీకొని అనంతరం ద్విచక్ర వాహన ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని లింగాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట డిపో నుండి మిర్యాలగూడ వైపుకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు నెంబర్ టీఎస్ 29 1969 ప్రయాణికులు దిగడం కోసం లింగాల క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉండగా వెనుక వైపు నుండి



సూర్యాపేట వద్ద రైస్ మిల్లు నుండి బయలుదేరిన నెంబర్ ఏపీ 27 వై 1179 గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడుపుతూ ఆగి ఉన్న బస్సు వెనకాల ఆగిన కారును ఢీకొని వెంటనే బస్సు ఢీకొని హుజూర్‌నగర్ నుండి సూర్యాపేట వైపు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురిలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు పలువురికి స్వల్ప గాయాలు అయినట్లు ప్రయాణికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమాచారాన్ని గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని ఈ సంఘటన తెలిసిన పలువురు గుసగుసలాడుతున్నారు. గాయాలైన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

నూతనకల్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):

దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకొని అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన మొగుల్ల వెంకన్న ఈ నెల 25వ తేదీ రాత్రి మండల కేంద్రంలోని శంబు లింగేశ్వర స్వామి ఆలయంలో ఉండిని పగల కొట్టి



అందులో ఉన్న డబ్బులను దొంగలించడంతో సోమవారం ఎర్రబాడు ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితుడు బస్టాండ్‌లో ఉండగా పోలీస్ వారిని చూసి అనుమానాస్పదముగా ఉండి పారిపోవుటకు ప్రయత్నం చేయగా అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు. అతని వద్ద నుండి నగదు 2541 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి పర్యవేక్షణలో ఎస్సై నరేష్ మల్లయ్య, నరేష్ శ్రీనివాస్, మన్సూలను డిఎస్పీ అభినందించారు.

## రాజాపేటలో వాజ్ పేయ్ జయంతి వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 99వ జయంతి సందర్భంగా సోమవారం రాజాపేట మండల కేంద్రంలో మహాత్మాగాంధీ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పండ్ల పంపిణీ కార్యక్రమం ఆసుపత్రులలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, జిల్లా ఓబీసీ మోర్చా చలమలపల్లి లక్ష్మణ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, దాచేపల్లి శ్రీనివాస్, బుర్ర శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వినోద్, దిడ్డి సత్యనారాయణ, జన్నే సిద్ధులు, శంకర్, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మిర్యాలగూడ(నిడమనూరు),డిసెంబర్ 25 (ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వె ళ్లితే..నిడమనూరు మండలం ముకు ందాపురం గ్రామం 4నెం బర్ ఎన్ఎస్పి కెనాల్ వద్ద త్రిపురారం మండలం నీలా యిగూడెం గ్రామని చెందిన ఇంజం నర్సి రెడ్డి(52) తన సొంత పనుల నిమిత్తం నిడమనూరు మండలం నారమ్మగూడెం ద్విచ క్రవాహనంపై వెళ్లి వస్తున్నాడు. అదే క్రమంలో ద్విచ క్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా లారీ



ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

త్రిపురారం,25,డిసెంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహేశ్వరపు జానకి రాములు కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి , బాధితుడి భార్య జయలక్ష్మికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన శంకరబోయి రమణ వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల వెంకట్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమాలలో తిరుమలగిరి (సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి బుర్రి రాంరెడ్డి, వెంకటరెడ్డి, అబ్దుల్ కరీం, అనుముల మహేష్, శ్రవణ్,సంతోష్, కోటేష్, తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి పరామర్శ

నూతనకల్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి మల్లమ్మ దశ దిన కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సోమవారం పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొప్పుల వేణారెడ్డి, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉప్పుల సురేష్, లింగయ్య, పన్నాల అశిరెడ్డి, మట్టపల్లి గంగయ్య, దండు సత్యనారాయణ, జటంగి వెంకన్న, జటంగి మల్లయ్య, బుచ్చిబాబు, లింగయ్య, రాజలింగం, గణేష్‌యాదవ్, మల్యాల లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):



భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ ఆత్మకూరు మండల పార్టీ కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి పూలమాల వేసి భాజపా వాళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, కాశీనాథ్, బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, బండి ఉప్పలయ్య, ఎడ్ల అనిత సత్తిరెడ్డి, నాగం శేఖర్, తుమ్మల మల్లారెడ్డి, రెడ్డిబోడి వెంకటయ్య, రాగటి మచ్చగిరి, బబ్బురి లింగం, చిత్రలేఖ, శైలజ, రజిత, ఆంజనేయులు, సూర్యప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాడోజు శ్రీకాంత్ రాజు జన్మదినోత్సవం పురస్కరించుకొని సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బర్తే కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక తేజ ఆసుపత్రి, శారద క్లినిక్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలిమినేటి జహంగీర్, కల్వల నరేష్, బుంగపట్ల యాకయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహ, గౌరవ అధ్యక్షులు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్షులు కురిమేటి యాదయ్య, యూత్ జిల్లా నాయకులు నర్రే సురేష్, పోచం ఉపేందర్, ఫౌండేషన్ ప్రతినిధులు బాలెంల మధు, గోవర్ధన్, రవీందర్ రెడ్డి, నోముల రమేష్, చిలుక రాములు, దేవస్వామి, సురారం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాల ఆగాపే చర్చిలో క్రిస్మస్ వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం జాల గ్రామంలో అగాపే చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. శాంతి సౌభాగ్యం కోసం ఏసుప్రభు త్యాగమూర్తి ప్రపంచానికి వెలుగునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, మల్లారెడ్డి, చెవిటి జాన్, చెవిటి బాబు, చెవిటి ప్రభాకర్, ప్రవీణ్, కున్నాల వెంకటమ్మ, రామ్ రెడ్డి పాల్గొని చర్చిలో ప్రార్థన చేసారు.

# యేసుక్రీస్తు జీవితం నేటికి అందరికి ఆదర్శప్రాయం


**రాష్ట్ర రోడ్డు,భవనాల సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**నల్లగొండ పట్టణంలో గడియారం సెంటర్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి**

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 25,ప్రభాతవార్త :** శాంతి కరుణ, సహనం ప్రేమతో జీవించిన యేసుక్రీస్తు జీవితం నేటికి అందరికి ఆదర్శప్రాయం, శత్రువుని కూడా ప్రేమించే గొప్ప మనసు గలవారు క్రైస్తవులని రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో గల బాప్టిస్టు చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్‌కట్ చేశారు. ఈ చర్చితో దాదాపు 30 సంవత్సరాల అనుబంధం తనకు ఉందని మీ ప్రార్థనల వల్ల సోనియా గాంధీ కల సాకారం అయ్యి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కరోనా సమయంలో చనిపోయిన పాస్టర్ రాజు ఆత్మ శాంతించాలన్నారు. ప్రజలందరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. క్రైస్తవ సోదరులందరికీ మరొక సారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, జిల్లా ఎస్పి అపూర్వరావు, జాయిర్ కలెక్టర్ శ్రీనివాస్,



మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్‌లు, నల్లగొండ పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైఎంసిఏ ప్రసిడెంట్ విలియమ్స్, సిఎస్ఎస్‌టిబిసి ప్రసిడెంట్ క్రిస్టాఫర్, పలు వార్డు కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**గుండాల, ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఖాళీ ఉండి సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు ఇచ్చేందుకు ఎన్నికల ముందు బీఆర్ఎస్ సర్కారు ధరఖాస్తులు ఆహ్వానించింది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారటంతో గృహలక్ష్మి పథకానికి త్వరలో కాలం చెల్లనుంది. ఈ స్థానంలో ఇందిరమ్మ ఇళ్ళు పథకం తెలుస్తుంది. కాగా గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు పొందిన లబ్ధిదారులు రాజకీయ కోణాల్లో నిజమైన జాబితాల నుండి తొలగిస్తే న్యాయ పోరాటానికి పలువురు లబ్ధిదారులు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తుంది. ప్రతి నియోజకవర్గం నుండి మూడు వేల మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం కింద మంజూరు ప్రొసీడింగ్‌లు జిల్లా అధికారులు పంపిణీ చేశారు. మంజూరి ప్రొసీడింగ్‌లు అందుకున్న లబ్ధిదారులు కొంతమంది ఇలా నిర్మాణాలను ప్రారంభించారు. ఆ పథకం అమలు కోసం ఈ ఏడాది జూన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మూడు వేల చొప్పున ఇళ్ళను మంజూరు చేసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.మూడు లక్షలను దశల వారీగా ఇవ్వాలని నిర్ణయించి ధరఖాస్తులను సైతం ఆహ్వానించింది. జిల్లాలో 34,147 ధరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా జిల్లాలోనే 2,963 మంది ధరఖాస్తులు రాగా అత్యల్పంగా మోత్కూరు మండలంలో 678 ధరఖాస్తులు వచ్చాయి. లక్షల ధరఖాస్తులు అర్హులుగా తేల్చారు. దీనికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాలు ఆయా జిల్లాల కలెక్టర్‌ల వద్దే ఉన్నట్లు సమాచారం. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇంటి నిర్మాణానికి చేయూత ఇస్తామని, మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొంది. ఈ నేపథ్యంలో గృహలక్ష్మి పథకానికి త్వరలో తెర పడనుంది. ఆ స్థానంలో ఇందిరమన ఇళ్ళ పథకం రానుంది. ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో భాగంగా సొంత స్థలం ఉన్న పేదల ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. స్థలం లేనవి వారికి స్థలంతో పాటు రూ.5లక్షలు ఇస్తామని చెప్పింది. అదే ఎస్సీ, ఎస్టీ, లబ్ధిదారులకు మరో రూ.1లక్ష అదనంగా ఇస్తామని వెల్లడించింది. ప్రస్తుతం ఈ పథకాన్ని ఏ రూపంలో తీసుకురావాలి ? ఎన్ని దశల్లో చేపట్టాలి ? ఎన్నింటిని మంజూరు చేయాలి ??లబ్ధిదారుల ఎంపిక ఎలా ? తదితర అంశాలపై త్వరలో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకానికి ఒక స్పష్టత వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రతి గ్రామంలోను, గ్రామసభలు నిర్వహించి ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ళ ధరఖాస్తులు స్వీకరించాలని కొత్త ప్రభుత్వం యోచిస్తుంది. త్వరలోనే గ్రామసభల తేదీలను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. కాగా గతంలో గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారుల పేర్లు కాకుండా గ్రామ సభలో కొత్త పేర్లు తీసుకొస్తే తీవ్ర గందరగోళానికి దారి తీసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా పార్టీల తారతమానం లేకుండా నిలువ నీడలేని లబ్ధిదారులందరికి గ్రామసభల్లో ఇళ్ల మంజూరు జాబితాలో చోటు కల్పిస్తే తప్ప రాజకీయ కోణంలో ఇళ్ళు మంజూరు జాబితా ప్రకటిస్తే గ్రామాల్లో గందరగోళ పరిస్థితులకు దారితీసే అవకాశాలు సైతం లేకపోలేదు.

# చండూరు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం



**చండూరు,25,డిసెంబర్,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులు,కౌన్సిర్లతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులు,వాటి అంచనాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధితోపాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అభివృద్ధిలో భాగంగా చండూరు రోడ్డు వెడల్పు, భూసేకరణ చేశారా అని అధికారులను అడిగారు. భూసేకరణ చట్టం ప్రకారం పేమెంట్ ఇచ్చిన తరువాతనే టెండర్ పిలవాలని అధికారులకు సూచించారు. 30కోట్ల నిధులలో ఇప్పటివరకు ఎంత వర్క్ చేశారని సంబందిత కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు.ండూరు మున్సిటీలో జరుగుతున్న పనులపై ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్నికల ముందు హడావుడిగా నాణ్యతలేకుండా సిమెంట్ రోడ్లతో పాటు మరికొన్ని కాంట్రాక్టు పనులు చేశారని , క్వాలిటీ కంట్రోల్ అధికారులను పిలిపించి చేసిన పనుల్లో నాణ్యత చెక్‌చేసిన అనంతరమే బిల్లుల ప్రాసెస్ చేయాలని ఆదేశించారు.అభివృద్దిలో భాగంగా జరిగే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాల లోపాలు లేకుండా చూడాలని,ప్రజలనుండి ఎలాంటి ఆరోపణలు లేకుండా పనులు చేపట్టాలని,సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత లోపించినట్లుగా ఉంటే మళ్లి వాటి స్థానంలో మళ్లి డామేజ్ కాకుండా పనులు చేయాలని అన్నారు.చండూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌ని రెడీ చేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే 25 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. అనంతరం చండూరు మున్సిపాలిటిలో మున్సిపల్ అధికారులతో కలిసి తిరిగి పనులను పరిశీలించారు.అంతకుముందు చండూరు మున్సిపాలిటీ చేరుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మున్సిపల్ నాయకులు,అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కోడి గిరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కారింగు రామ్మూర్తి,ఐతరాజు మల్లేష్,భీమనపల్లి శేఖర్, కొరిమి ఓంకారం, కావలి ఆంజనేయులు, కదారి ముత్యాలు, బోడ వెంకటేశం, మాదగోని ఆంజనేయులు, సాపిడి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వం, సహనం వంటి యేసు బోధలు అందరికీ అనుసరణీయం

**మదర్ థెరిస్సా సంస్థ సేవలు ఆదర్శవంతం - ఎమ్మెల్యే**




**నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** యేసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం ఎప్పటికీ ప్రతి ఒక్కరికీ అనుసరణీయమైనవని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.ఆదివారం క్రిస్మస్ పండగ సందర్భంగా మండల కేంద్రంలోని మదర థెరిస్సా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.క్రిస్మస్ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఫాదర్ పోలిశెట్టి జూలియన్, ఉపాధ్యక్షుడు మాదాను జోసెఫ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంస్థ వారు ప్రతి సంవత్సరంలాగే ఏర్పాటు చేసిన దుప్పట్లను గ్రామపంచాయితీ సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిసా సంస్థ ఒక్క నార్కట్‌పల్లి మండలమే కాకుండా జిల్లాలోనే అనేక ప్రాంతాలలోని మహిళలు మరియు రైతులకు స్వయం ప్రతిపత్తి మరియు సుస్థిర వ్యవసాయం పై ఇస్తున్న అవగాహన మరియు అవలంబిస్తున్న కార్యక్రమాలను తెలుసుకుని సంస్థను అభినందించారు.ముఖ్యంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమ పుస్తకాలను అందిస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడిందని మతసామరస్యాన్ని కాపాడుకుంటూ పరిపాలన పారదర్శకంగా ప్రజాస్వామికంగా సాగుతుందని అన్నారు.క్రైస్తవ సోదరులు సంతోషము, ఆనందోత్సాహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు.అనంతరం సంస్థ ఆధ్వర్యంలో అందరికీ భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, నాయకులు సట్టు సత్తయ్య, భరత్, పుల్లెంల అచ్చాలు గౌడ్, సిద్దగోని స్వామి గౌడ్, ప్రజ్ఞానురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్, చందు, నరుకుబిందెల నర్సింహ్మా, పట్టణ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంస్థ సిబ్బంది లూర్దురాజు, జోసెఫ్, కుషలవ, మనిత, నిర్మల, నందిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు గాలికి వదిలేశారు





**-ఈ ప్రభుత్వమైనా పట్టించుకుంటుందా**

**-భీమారం -మిర్యాలగూడ రోడ్డు ప్రయాణికుల ఆవేదన**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కోటి ఆశలు**

**వేములపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** గత తొమ్మిదేళ్ల పాటు పాలకులు కాంట్రాక్టర్‌కి కొమ్ము కాయడంతో భీమారం - మిర్యాలగూడ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగిన పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. సూర్యాపేట నుండి భీమారం మీదుగా శెట్టిపాలెం సమీపంలోని అద్దంకి -నార్కెట్‌పల్లి రహదారి వరకు 28 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ వరకు 9 సంవత్సరాల క్రితం నిధులు మంజూరైయ్యాయి. పనులు ప్రారంభించి ఏళ్లు గడిచినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. ఈరోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే రెండు జిల్లాలతో పాటు వరంగల్ నుండి గుంటూర్‌కు తక్కువ సమయంలో ప్రయాణించడానికి వీలుంటుంది. ఈ మార్గంలో ప్రతి రోజుకు వందలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. గత పాలకులు అంటి ముట్టినట్లు వ్యవహరించడంతో పనులు సకాలంలో పూర్తి కాలేదని ప్రస్తుత ప్రభుత్వంలోనైనా రోడ్డు పనులు వేగవంతం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రోడ్లు, భవనాలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఈసారి తప్పకుండా రోడ్డు విస్తరణ పనులు పూర్తయితాయని ప్రయాణికులు వేములపల్లి మండల ప్రజలు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారు.

### గత పాలకుల నిర్లక్ష్యమే కారణం:

సూర్యాపేట, నల్లగొండ జిల్లా పరిధిలో మిరా ్యలగూడ వెళ్లే ప్రధాన రహదారి మూడు నియోజకవర్గాలను కలుపుతూ వెళ్లుతుంది. గత పాలకుల నిర్ల్లక్ష్యం కారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టి 9ఏళ్లు పూర్తి అయిన పనులు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ప్రస్తుత పాలకులైన రోడ్డు విస్తరణ పనులపై శ్రద్ధ చూపి అసంపూర్తిగా ఉన్న పనులను కావాలని పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండల పరిధిలెఓని శెట్టిపాలెం మొల్కపట్నం, రావులపెంట, లక్ష్మిదేవిగూడెం, ఆమనగల్లు, భీమారం గ్రామం ఉంది. సూర్యాపేట నియోజవర ్గంలోని వేదురువారిగూడెం తండా, కుసుమవారిగూడెం గ్రామాలు ఉన్నాయి. ముగ్గురు ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికి రోడ్డు పనులు పూర్తి చేయడంలో విఫలం అయ్యారని ప్రజలు బహిరంగంగానే గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### పూర్తి కాని కల్వర్టులు:

భీమారం మిర్యాలగూడ రోడ్డు నిర్మాణంలో భాగంగా వేములపల్లి మండడలంలో చేపట్టిన ఆధునీకరణ పనులు నేటి వరకు పూర్తి కాలేదు. నిర్మాణంలో 9బాక్స్ బ్రిడ్జి కల్వర్టులు ఉండగా గూనల ద్వారా నిర్మించాల్సిన కల్వర్టులు 50కి పైగా ఉన్నాయి. బాక్స్ బ్రిడ్జి నిర్మాణంలో ఆరు నిర్మాణం పూర్తి కాగా మరో మూడు పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తయిన బ్రిడ్జీల వద్ద మట్టి పోయకపోవడం వలన ప్రయాణికులు తాత్కలిక రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తుంది. గూనల నిర్మాణంలో 30 నిర్మాణాలు పూర్తికాగా మరో 20 పాటు పెండిగ్‌లో ఉన్నాయి. ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒకచోట రోడ్డును తవ్విన గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు:

9 సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలల్లో కంకర మాత్రమే పర్చి బిటిరోడ్డు వేయకపోవడంతో దుమ్మ దూళి వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని పలు గ్రామాలల్లో పలుమార్లు రాస్తారోకోలు నిర్వహించిన వర్షాకాలంలో ఏర్పడిన లోతైన నీటి గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల ముంగిట్లోకి.. ప్రజా పాలన




**- ఈనెల 28నుంచి జనవరి 6వ వరకు సమావేశాలు**

**- ఐదు గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ**

**-పక్కదారి పట్టకుండా నిజమైన లబ్దిదారులకే పథకాలు**

**-ప్రజాపాలన కోసం ప్రత్యేక అధికారులు బృందాలు ఏర్పాటు**

**మునుగోడు డిసెంబర్ 25 ప్రభాతవార్త :** తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ఆరు గా ్యరంటీలు ప్రవేశపెటి ్ట అమలు చేస్తామని ప్రజలకు హామీఇచ్చి నేడు రాష్ట్రంలో అధికారంలోకివచ్చిన విషయం తెలిసిందే.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి అడుగువేస్తూ పల్లె పల్లెనా రాష్ట్రమంతటా ప్రజల ముంగిట్లోకి.. ప్రజా పాలన సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుటి ్టంది.గత ప్రభుత్వ లోపాలను సవరించడంతోపాటు ఆరు గ్యారంటీల పథకాలు పక్కదారిపట్టకుండా నిజమైన లబ్దిదారులకు చేరేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడి ్డ పకడ్బందీగా ప్రభుత్వ యంత్రాంగాన్ని గ్రామస్థాయి ప్రజలకు చేరువగా జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో సచివాలయంలో సమావేశం ఏర్పాటుచేసి దిశానిర్ధేశం చేశారు.నిజమైన లబ్దిదారులకు దశలవారీగా నిర్ణీత కాలపరిధిలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు,ఆరు గ్యారంటీలను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తనదైన మార్క్ సాగిస్తునా ్నరని చెప్పవచు ్చ. ఈనెల 28నుంచి జనవరి 6వ వరకు ప్రతి గ్రామంలో,పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించనుంది.ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారంటీలు అయిన మహలక్ష్మి,రైతు భరోసా,గృహజో ్యతి,ఇందిరమ్మఇండ్లు చేయూత పథకాలకు దరఖాస్తులు గ్రామస్థాయిలో స్వీకరించబడుతుంది.దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారులు దరఖాస్తులను వెంటనే పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయబడుతుంది.ఇందుకోసం ప్రభుత్వం ప్రతే ్యక అధికారుల బృందాలు ఏర్పాటు చేసింది.మండలస్థాయిలో ఏర్పాటుచేసిన బృందాలు ప్రతి బృందం రోజుకు రెండుగ్రామసభలు నిర్వహించేటట్లు ఏర్పాటు చేయనుంది. గ్రామపంచాయితీ పరిధిలో గ్రామ కార్యదర్శి,సర్పంచ్,వార్డ్‌సభ్యుల మధ్య 100కుటుంబాలకు ఒక కౌంటర ఏర్పాటు చేయనుంది.దరఖాస్తుల స్వీకరణ గందరగోళం జరగకుండా మహిళ,పురుషుల కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు.ఐదు గ్యారంటీలకు నిజమైన లబ్దిదా రులను గ్రామసభల ద్వారా ఎంపికచేసే విధంగా జిల్లా కలెక ్టర్,ఎసీ ్పలు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు చొరవచూపుతున్నాయి.దరఖాస్తుల సీ ్వకరణకు ముందు అవసరమైన వివరాలతోపాటు ఆదార్‌కార్డ్,తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా సమరి ్పంచేలా అధికారులు చూడాలి.దరఖాస్తుదారులు అధికారుల నుండి తప్పనిసరిగా రశీదు పొందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.

# మునుగోడును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**



**మునుగోడు డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెలే ్య కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం మునుగోడుక్యాంప్ కార్యాలయంలో మండలంలోని 26గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న బెల్ట్‌షాప్‌లు మూసివేయాలని ప్రజలకు సూచించారు.ఎన్నికల ప్రచారం చేస్తున్న సందర్భంలో ఎంతో మంది మహిళలు గ్రామాలలో విచ ్చలవిడిగాఉన్న బెల్ట్‌షాపుల వలన సంసారాలు ఆగమైపోతునా ్నయని తమదృష్టికి తీసుకువచ్చారన్నారు.ఎన్నికల ప్రచారంలో బెల్ట్‌షాప్‌లు మూసివేస్తామని హామీ ఇచ్చిన దానికి అనుగుణం

గా బెల్ట్‌షాప్‌ల మూసివేతకు కార్యాచరణ ప్రకటించారు.మద ్యపానానికి వ్యతిరేకం కాదు కానీ బెల్ట్‌షాపులు ఎక్కడపడితే అక్కడదొరకడం వలన యువత చెడిపోతుందన్నారు.చట్టప్రకారం బెల్ట్‌షాపుల్లో అమ్మడానికి వీలులేదని,గ్రామాల్లో నాయకులు అందరు ఏకమై బెల్ట్‌షాప్‌లు బంద్‌చేయించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని, ఈఅంశం రాజకీయాలతో సంబంధం లేదన్నారు.బెల్ట్‌షాపుల ఉద్యమం మునుగోడునుంచే ప్రారంభం కావాలన్నారు.ఇది ఉద్యమంలా గా రావాలి,బెల్ట్‌షాపులు మూసివేయాలని ప్రతి గ్రామంలో దండోరా వేయించాలన్నారు.గ్రామాభివృద్ధి కోసం ఒక కమిటి వేయాలని,ఈ 10మందిలో 4గురు మహిళలు ఉండేలా చూసుకోవాలన్నారు.ఊరి పొలిమేరల్లో తాగుడు,గంజాయి లేకుండా చేయడం ఈ కమిటి విధి అన్నారు .ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాసరెడ్డి,వేంరెడ్డి సురేందర్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్,బీమనపల్లి సైదులు,జాజుల అంజయ ్యగౌడ్, జాల వెంకటేశ్వర్లు, పాల్వాయి చెన్నారెడ్డి, యాదయ్య ,సైదులు, లింగస్వామి, భాస్కర్, వెంకన్న, దోటి నారాయణ, శ్రీను, ప్రమోద్‌రెడ్డి, పాల్, వై.జితేందర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, ఎండి.అన్వర్ తదితరు లు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన సమావేశం



**జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్**

**నల్లగొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారం కొరకు క్షేత్రస్థాయిలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమ అమలుపై జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో జిల్లా కేంద్రంలోని ఎంఎన్‌అర్ కన్వెన్షన్‌హాల్‌లో మధ్యాహ్నం 2గంటలకు ఈనెల 26న అవగాహన సదస్సు నిర్వహించనన్నట్లు నల్లగొండ జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్ తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట, భువనగిరియాద్రాది, నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా పాలనాధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా, డివిజన్ పరిధిలోని వివిధశాఖల అధికారులతో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8పనిదినాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి రోజు రెండు షిఫ్టులలో నోడల్ అధికారి అధ్వర్యంలో వివిధశాఖల అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మహాలక్ష్మిపథకం, రైతుభరోసాపథకం,గృహజ్యోతిపథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూతపథకంలో అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్‌కమిషనర్ కందూరి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి

# మంత్రి ఉత్తమ్‌ను సన్మానించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీట ిపారుదల శాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమకుమార్‌రెడ్డిని సోమవారం ఘనంగాసన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచి నూతన కాంగ్రెస్ ప్రభుత వ్ంలో మరోసారి మంత్రిగా నియమించబడినందుకు రైస్‌మిల్లర్స్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మినరసింహా రావు, ఉపాధ్యక్షులు ఈగా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కామిశెట్టి సోమయ్య, గజ్జి ప్రభాకర్‌రావు, గెల్లి అప్పా రావు, కీతా వెంకటేశ్వర్లు, ఒరుగంటి నాగేశ్వరరావు, మట్ట పల్లి వెంకటనారాయణ, కుక్కడపు అనిల్, ఒరుగంటి శ్రీనివాస్, పొలిశెట్టి నాగేశ్వరరావు, గుండా శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, యాదగిరి, ఏలూరి రాంబాబు, దొంగరి వెంకటేశ్వర్లు, పాల్వాయి శ్రీను, లింగారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చ్‌ల్లో ఫాదర్లు ప్రత్యే క ప్రార్ధనలు నిర్వహించి లోకరక్షకుడైన శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదిన విశేషాలను వివరించి క్రీస్తు చూపిన దారిలో సన్మార్గంలో నడవాలని కోరారు. పట్ట ణంలోని 13వ వార్డులో అంబేద్కర్‌కాలనీ చర్చ్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని క్రైస్తవ సోదరులతోకలసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అలాగే పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధిలోకి హుజూర్‌నగర్‌ప్రాంతం మరింత ముందుకు వెళుతుందనా న్నరు. పేదలకు, వార్డు సభ్యులకు ఏ ఇబ్బందులు ఎదురైనా అందుబాటులో ఉండి మంత్రి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చ్‌ఫాదర్ మంద వెంకన్న, మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, సైదులునాయక్, శోభన్‌బాబు, మంద రవి, నాగేశ్వరరావు, ఇమ్మానియేల్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో .... పట్టణంలోని రిటైర్డ్ ఎంఈవో ఎంబి. దేవదానం నివాసంలో రిటైర్డ్ ఉద్యోగి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు అంకతి అప్పయ్య, దొంతగాని సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి, వీరారెడ్డి, ఎంఎస్ఎన్. రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మినృసింహవేణుగోపాలస్వామి ఆలయంలోధనుర్మాస ఉత్సవాల్లో భాగంగాసోమవారం స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకంమరియు అష్టోత్తరశతనామావళి, గోత్రనామాలు, సేవా కాలం, ఆరగింపు, స్వామివారికి, అమ్మవారికి అళ్వారులకు మంగళాశాసనాలు, 9వ పాశురతాత్పర్యం, తదుపరి తీర్ధప్రసాదాలవినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, ఆలయకమిటి చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ సుర భికుశేల్, గువ్వల కిట్టయ్య, యరగాని గురవయ్య, రాగం లింగయ్య, యరగానిపూర్ణ, చిమట సోమ లింగం, లింగయ్య, గోవిందరెడ్డి, ఎల్లయ్య, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులుపాల్గొన్నారు.

# దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో షిర్డీ సాయిసమాజ్ ఆధ్వర్యంలో సోమవారం దత్త జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే ఈ జయంతి ఉత్సవాల్లో మొదటిరోజు సాయిబాబా దత్తాత్రేయస్వాముల ఊరేగింపు, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు మూర్తులకు చామంతి, మల్లెలతో ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, షిర్డీ సాయిసమాజ్ సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపునూరి శేఖర్, జాయింట్ సెక్రటరీ ఆకుల రాము, గుండా రమేష్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మైలవరం నాగేశ్వరరావు, గోపయ్య, ప్రతాప్‌రెడ్డి, సీతారామయ్య, అనంతరాములు, సైదారత్నం, ఒరుగంటి రాజ్యలక్ష్మి, వంకాయల పద్మావతి, సుజా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను సన్మానించిన టిడిపి నియోజకవర్గ నాయకులు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**



తెలంగాణ మంత్రిగా నియమించబడి హుజూర్‌నగర్‌కు వచ్చిన నీటిపారుదలశాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమకుమార్‌రెడ్డిని హుజూర్‌నగర్‌నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపి పూలబొకేలతో, శాలువాలతో సోమవారం హుజూర్‌నగర్‌లో సన్మానించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయనకు ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లుగౌడ్, గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్యముదిరాజ్, పట్టణ గౌడ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, మండలపార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, టిడిపి పార్టీపట్టణ ఉపాధ్యక్షులు చంద్రగిరి సాంబ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతి వేడుకలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం పట్టణపార్టీ అధ్యక్షుడు ఇంటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు దేనుమకొండ రామరాజు, గుండా గోపి, కొల్లోజు నాగేంద్రాచారి, పిల్లి నగేష్, మురళి, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.






# ఏరియా అసుపత్రులో బంధువుల రోదనలు

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



నిడమనూరు మండలంలోని వేంపాడ్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందిన విషయం విధితమే. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు వారి మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృత్యువాతపడడంతో ప్రజలను తీవ్ర మనోవేదన కలిగించింది. పెద్ద సంఖ్యలో వచ్చిన మృతుల కుటుంబీకుల అర్తనాదాలతో అసుపత్రి ప్రాంగణమంతా మార్మోగింది. ఏరియా అసుపత్రి వద్ద మృతుల కుటుంబాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) పరామర్శించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామానికి తరలించారు.

# స్వీపర్ కుటుంబానికి అర్ధికసాయం

**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం లావుడితండా ప్రాథమిక పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న బిచ్చానాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. 40 ఏళ్లుగా సేవలందించిన బిచ్చా మృతి పట్ల గ్రామ ఉద్యోగుల సంఘం తరపున సేకరించిన రూ. 20వేల నగదును సోమవారం అయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లావూడి జగన్, వరలక్ష్మి, గోవింద్, భాగ్యలక్ష్మి, సరోజ, రాజు, హరి, భూపతి, మధు, జానకిరామ్, వెంకట్రామ్, వీర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కిస్మస్ వేడుకలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని క్రైస్తవులు, కిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని వినోభనగర్ అర్సిఎంచర్చి రంగ్రేజ్‌బజార్‌లోని తెలుగు బాప్టిస్ట్ చర్చి, బంగారుగడ్డలోని తెలుగు బాప్టిస్ట్‌చర్చి, సుందర్‌నగర్, విద్యానగర్, రాంనగర్, గూడూరు, అవంతీపురం, బాదలాపురం, అలగడప, ఎర్రావులపాడ్, దుబ్బతండా, ఇందిరమ్మకాలనీ, చింతపల్లి, నందిపాడ్, గోగువారిగూడెం తదితర ప్రాంతాలు, గ్రామాల్లో అర్ధరాత్రి వరకు, ఉదయం ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనల్లో కెఎస్‌విక్టర్, సంపత్‌కుమార్, ఎలీషా, మేరీవిజయా, పి. జోజి, హన్యానాయక్, కోడిరెక్క రాజేందర్‌కుమార్, కోడిరెక్క శౌరి, చిన్నప్ప, కోడిరెక్క కిరణ్‌కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులున, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# అయోధ్య అక్షింతల శోభాయాత్ర

మోతె, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):
అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అక్షింతలు సోమవారం మండల కేంద్రానికి చేరుకున్నాయి. అయ్యప్ప భక్తులు అక్షంతలతో ఊరు బయట నుంచి శోభాయాత్రగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ రామాలయం వద్దకు చేరుకోగా రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 1 నుంచి 15 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుందని అయోధ్య రామ మందిర ట్రస్ట్ జిల్లా సభ్యులు మెంచు నాగరాజు తెలిపారు. ఆలయ విగ్రహ ప్రతిష్ట రోజు ప్రతి ఇంట్లో దీపం వెలిగించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



మండల కన్వీనర్ కావేటి బాగ్యయ్య, సర్పంచ్ మెట్టు అలివేలు, నారాయణరెడ్డి, అయ్యప్ప భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



ఏసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని క్రైస్తవులు పవిత్రంగా నిర్వహించే క్రిస్మస్ పండుగను మండల కేంద్రంలోని చర్చలతో పాటు గ్రామాల్లోని చర్చల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో క్రీస్తు ఆరాధన మందిరంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షులు పేరాల రాజరత్నం, దూపాడు గ్రామ శివారులోని గ్రేస్ డైమండ్ ఇవాంజిలికల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దేవతోటి జాన్ ప్రకాష్, అదేవిధంగా గ్రామంలోని ఎల్‌జిఆర్ మెమోరియల్ చర్చ్ పాస్టర్ గంటెపంగి రణపంగ నర్సయ్య, ఇమ్మానియేల్, పెన్‌పహాడ్ గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఏసురత్నం, అదేవిధంగా గ్రామాల్లోని పాస్టర్లు రవి నాయక్, ఆనంద్, ఏలియా రాజ్, ఏలీషా, ఏసుక్రీస్తు బోధనలను బైబిల్ ప్రకారం అందించారు. లోక రక్షకుడైన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. అంతకుముందు క్రైస్తవులు ఏసుక్రీస్తు కీర్తనలను ఆలపించారు. అనంతరం ఆయా చర్చల్లో క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని కేకులను కట్ చేసి క్రైస్తవులకు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ చర్చల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏసుక్రీస్తు పుట్టుకపై నాటికలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు పలువురికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు చలిగంటి రత్నకుమార్, స్వప్న, ఒగ్గ సామేల్, సుధా, బ్యూలా, మేరీ, యూనిస్, కీర్తనకుమార్, అఖిల్, ఆకాంక్ష, దివ్య, దీవెన, ప్రసన్న, ఆనంద్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికుడు మాజీ ప్రధాని వాజ్‌పేయి:శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 25 (ప్రభాతవార్త



స్ఫూర్తి ప్రధాత దార్శనికుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి అని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని భారతీయ యువమోర్చ కార్యవర్గ సభ్యుడు చిల్లంచర్ల అభి అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ దేశ సమగ్రతకు కట్టుబడి సుస్థిర పాలన అందించిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దమాం భరత్, వెంకన్న, పట్టణ కార్యదర్శులు చిలుకూరి శ్యామ్, బంటు గిరి, ఎడ్ల రమేష్, యువమోర్చా పట్టణ నాయకులు నవీన్, అశోక్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని పేదనెమిలా గ్రామానికి చెందిన చిప్పలపల్లి అభినయ్‌కి ఐఐటి ముంబైలో ప్రదమ సంవత్సరం చదువుతుండడంతో కాలేజ్ ఫీజుకు డబ్బులు లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మాధ్యమాల్లో పెట్టడంతో స్పందించిన నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రామమల్లారెడ్డి సోమవారం ఆ విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారికి విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీస్తు జననం మానవ రక్షణ కోసమే

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):
యేసుక్రీస్తు ఈ లోకంలోకి మానవుల రక్షణ కోసమే జన్మించాడని పాస్టర్ గంటెపంగి ఇమ్మానుయేల్ అన్నారు. దూపహాడ్ గ్రామంలోని ఎల్‌జిఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాక్యసందేశం చేశారు. లోక రక్షకుడు యేసుక్రీస్తు అని ఆయన జననం సమస్త మానవాళికి ఆశీర్వాదమని తెలిపారు. ఆయన ద్వారానే నిత్యమైన జీవము, మార్గం, సత్యం, కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం పలువురికి అందించిన కేక్‌లను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నన్నెపంగ శ్రీను కృష్ణవేణిల దంపతులు వృద్ధుల సౌకర్యార్థం అందించిన స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ గంటెపంగి రజిని ఇమ్మానుయేల్, సంఘ అధ్యక్షులు నన్నెపంగ ఇశ్రాయేల్ గంటెపంగి మాతంగి రవి, ట్రెజరర్ గుగ్గిల్ల సతీస్, సభ్యులు గుగ్గిల మత్తయు, మేకల సమూయేలు, యోహాన్, అరవింద్, మదు, విజయ్, సాంసన్, సాగర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మహిళలకు చీరెల పంపిణీ

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ దంపతులు ఒగ్గ సతీస్ స్వప్న క్రైస్తవ మహిళలకు సొంత నిధులతో ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ప్రతి ఒక్కరికి శుభ సూచకమని లోక రక్షణార్థం ఏసుక్రీస్తు పుట్టారని ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. క్రైస్తవ పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసురత్నం, సంఘ అధ్యక్షులు ఒగ్గ సామేల్ సుధా, ఆకాంక్ష, అఖిల్, భరత్‌కుమార్, శోభా, కట్ల కమలమ్మ, వెంకటమ్మ, ప్రమీల, రజిత, కావేరి, కాషాయ్య, జానకిరాములు, కలమ్మ, రవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆలేరు, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని సోమవారం ఆలేరు మండల కేంద్రం గుండ్లగూడెం గ్రామంలో సీఎస్ఐ వేస్లీ చర్చ్ మున్సిపల్ పరిధిలో పలు చర్చిలకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు మార్గం శాంతి మార్గం అని, క్రీస్తు చూపించిన బాటలో ప్రతి నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, మార్క్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, రాష్ట్ర ఒబిసి కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీరామకృష్ణ విద్యాలయం 1998/99 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం రోజున స్థానిక పద్మావతి గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. తమ వంతుగా గురువులను గౌరవించి మొమెంటుతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూకంటి కవిత, ఎండీ గౌస్య, లక్ష్మారావు సంధ్య రాణి, మంద బాగ్య, ఎండి హంజాత్, కుండే స్వామి, మొరిగాడి దినకర్, దీపక్‌రెడ్డి, పుట్ట శ్రీను, స్వామి, బీదని సంతోష్, చెంకూరి ప్రదీప్, ఎలుకపాటి బాన్సుప్రకాస్, భారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ

ఆలేరు, డిసెంబర్ 25, (ప్రభాతవార్త):



మాజా ప్రధాని బారతరత్న అటల్ బిహారీ వాజ్పెయి జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ దావఖానలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు వనపునూరి వీరేశం ఆద్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు బహంగీర్, తోట మల్లయ్య, కటకం రాజు, పత్తి రాములు, కల్లెం రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సిపిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పూజ, అమ్మవారి పూజ నిర్వహించి అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యం, కర్పూర హారతి, నిర్వహించి 18 కలిశాల పూజ నిర్వహించి శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పడి పూజా కార్యక్రమం, మంత్రపుష్పం, ఆత్మప్రదక్షణ, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోష, భూతనాధ స్తోత్ర రత్నావళి, మంగళహారతి నిర్వహించారు. తుర్కపల్లి ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి ఉపేందర్ రెడ్డి, గురుస్వాములు తిప్పారం నాగ, బ్రహ్మం, పత్తిపాటి ఆనంద్ కుమార్, దొమ్మాట భాస్కర్, రాచర్ల నాగరాజు, బడుగు మల్లేష్, రాజేష్, వెంకటేష్, నామాల రాజు, ఉదయ్, బోరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, లవయ్య, మహేష్, హరీష్, కూరెళ్ళ, సందీప్ చారి, పుట్ట ఆంజనేయులు, కట్కూరి రాజు గౌడ్, మడిగే వెంకటస్వామి, బోడ నవీన్ కుమార్, వాసాలమర్రి సర్పంచ్ పోగుల ఆంజనేయులు, కూరెళ్ళ శ్రీనివాస్, బోయిని కుమార్, వంగాల ఉదయ్, ఆదిమూలం రాజేష్, కూరెళ్ళ వినోద్, గంగరబోయిన కార్తీక్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫా ఒమేగా పెంథ్ కోస్టల్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రం ఆల్ఫా ఒమేగా పెంథ్ కోస్ట్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాస్టర్ సోలేమన్‌తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభు ఏసు తన కరుణ, దయ, క్షమాపణ, సమానత్వం, సౌభ్రాతృత్వం, శాంతి, అహింస ప్రభోదాలతో ప్రపంచాన్ని సన్మార్గం వైపు నడిపించాడు అని వారి ప్రబోదాలను మనం ఆచరించాలని సూచించారు. మీ దైవ ప్రార్ధనలు నా గెలుపుకు కృషి చేశాయని కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆశీస్సులతో మీకు నేను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు బీర్ల ఫౌండేషన్ సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎస్పై నాగరాజు, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, నాయకులు కందడి అనంత రెడ్డి, పోతగాని మల్లేశం, కట్టెకోల హన్మంతు, బత్తిని ఉప్పలయ్య, పైళ్ళ దామోదర్ రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, కొండపల్లి ముత్యాలు, కానుకుంట్ల యాదగిరి, ఎలిమినేటి మురళి, కొండపల్లి నరేష్, సాంబ, మొల్గూరి రాజు, లోడి ఉదయ్, యాస సుభాష్, గుండేగాని కిరణ్, లోడి మహేష్, యాస మురళి, గడ్డం హరీష్, దిగోజు భరతన, పబ్బతి చంటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన, సుబ్రహ్మణ్య షష్టి



**రాజాపేట ప్రభాతవార్త:**
మార్గశిర మాసం సోమవారం రాత్రి భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, బుడుమ నిశాంత్, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఎక్కలదేవి సోమరాజు, బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్ధప్రసాదాలను అందజేశారు. ప్రసాద దాత సోమసాని రాజమల్లయ్య హంస దంపతులకు ప్రతేన్యక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేకంగా భజన కార్యక్రమం కూడా కొనసాగించారు.

## నేడు రాజాపేటలో శ్రీరామ జన్మభూమి అక్షింతల స్వాగత యాత్ర

**రాజాపేట ప్రభాతవార్త:**
అయోధ్య శ్రీ రామ జన్మభూమి నుండి వచ్చిన అక్షింతలు రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలకు వితరణ చేసేందుకు మంగళవారం స్వాగత యాత్ర ఉదయం పదిగంటలకు ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. సోమవారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏర్పాట్లను పూర్తిచేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఉదయం 10 గంటలకు శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్దకు మండలంలోని అన్ని గ్రామాల నుండి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్ సభ్యులు, శ్రీరామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అనంతరం గ్రామాల వారీగా కళాశాలలో రాజాపేటలో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ ఊరేగింపు సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకారని కోరారు.






## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సాప రామక్క మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు సాప శ్రీశైలంకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో నేటి నుండి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్ధిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీశైలం, సాప మల్లయ్య, కడేరు సత్యనారాయణ, బుద్ది శ్రీశైలం, గడప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అటల్ జీ ఒక ఆదర్శం అధికారం కంటే ఆదర్శాలు గొప్పవాని నిరూపించిన త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, బానోతు నరేందర్ నాయకన, ఏడుమూల ఆంజనేయులు, మేకల పాండు, షేక్ చాంద్ పాషా, కానుగంటి భాస్కర్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



అడ్డగూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్దేవి గ్రామంలోని ప్రేయర్ పవర్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి యేసు జీవిత చరిత్రను విచరించగా, మహిళలు గీతాలను ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్, ఎంపిటీసీ బట్ట చిన్న వెంకటయ్య, పిల్లి గంగయ్య, రేఖల ఎల్లయ్య, బెజగం ప్రశాంత్ పాల్గొన్నారు.

# నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌కు అంతర్జాతీయ అవార్డు

**-సేవా కార్యక్రమంలో అగ్రగామి నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌లు**
**- వాసవిక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి**

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*

వాసవి 104 జిల్లాలలో ఉత్తమ సేవలందించినందుకుగాను నేరేడుచర్ల వాసవి,వనితాక్లబ్‌లు అంతరా్జతీయఅవార్డుకు ఎంపికైనట్లు వాసవిక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వెల్లడించారు.నేరేడుచర్లలోని అన్నప ూర్ణసమేత విశ్వేశ్వరాలయంలో నిర్వహించిన వాసవిక్లబ్ విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ అవార్డుతోపాటు ప్రస్తుతం డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనకుకూడా అంతర్జాతీయ అవార్డ్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు.నేరేడుచర్ల వాసవి,వనితాక్లబ్‌లు 2023సంవత్సరంలో 180కిపైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచి వాసవి,వనితాక్లబ్ అంతరా్జతీయ అవార్డుపొందడం గర్వకారణం అన్నారు.ఇదే స్ఫూర్తితో 2024సంవత్సరం నూతన కార్యవర్గం విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.వాసవి,వనితాక్లబ్‌లు అంతరా జ్తీయ అవార్డుకు ఎంపిక కావడంపట్ల హర్షంవ్యక్తంచేస్తూ అభినందించారు.అనంతరం వాస వి,వనితాక్లబ్‌ల అధ్యక్షులు,కార్యదర్శులు,కోశాధికారులను శాలువాలతో ఘన ంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ,డిస్ట్రిక్ట్ ప్రొగ్రామ్‌కోఆర్డినేటర్ కందిబండ వాసంతి,డిస్ట్రిక్ట్‌జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు,వాసవి,వనితాక్లబ్‌ల అధ్యక్షులుకొత్త




లక్ష్మణ్,వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు,పొలిశెట్టి సంధ్య,కోశాధికారి పొలిశెట్టి అశోక్,ఆర్యవైశ్యసంఘం మండల,పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు,పాల్వాయి రమేష్,మాజీ జోన్‌చైర్మన్ గెల్లి మహాలక్ష్మి,గుండా సత్యనారాయణ,తడకమళ్ల పరమేశం,గోళ్ల సుధాకర్,మాశెట్టి సైదయ్య,మాశెట్టి మోహన్,పాల్వాయి గోపాలకృష్ణ,ఉప్పల పుల్లయ్య,పోతుగంటి సత్యనారాయణ,జూలూరు అశోక్,పొలిశెట్టి శ్రీనివాసరావు,సింగిరికొండ లచ్చయ య్య,కావ ేశ్వర రావు,శ్రీనివాసరావు,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,శ్రీరాం సత్యనాం ాయణ,ఎన్.శ్రీ నివాస్,అమరలింగం,అనిత,ఇందిర,అరుణ,సద్గుణ,విజయ,సరస్వతి,పద్మ,ధ నలక్ష్మి,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివకేశవులకు పంచామృత అభిషేకములు

*మేళ్ళచెరువు డిసెంబర్ 25 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదాభూనీళాసమేత శ్రీవెం కటేశ ్వరస ా ్వమిఆలయ ంలో,శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవకార్యక్రమాలలో భాగంగా సోమవారం శివకేశవులకు పంచామృత అభిషేకములు,శ్రీగోదాలక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తరశతనామాలతో కుంకు మార్చ నలు, తిరుపా ్వవైపాశు రపఠనవ ఖలు,ప్ర వచనములుదైవనామస్మరణభజనలు,గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.స్థానిక శ్రీఇష్టకామే ్వరిసమేత శ్రీస్వయ ంభుశంబ ులింగేశ ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహానా ్యసపూర్వక రుద్రాభి ేషకములు, బిళ్వఅర్చ నలు,మంగ ళహార తులు, అన్నప్ర సాదవితరణ,గుడిసేవలు ఘనంగా జరిగాయి.మండలంలోని అన్ని గ్రామాల్లోగల చర్చిలలో క్రిస్మస్ వేడుకలు,ప్రార్ధనలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో చైర్మన్ వర్రా వెంకటరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష ్ణువర్ధనశ ర్మ,శివధ ానుంజయశ ర ్మ,కూన్‌రెడ్డికొండా రెడ్డి,లంకెల నర్సి ంహారె డ్డి,సుదర్శనం ప్రసాదాచ ార్యులు,వె ాహనక భానుకిరణ్‌శ ర్మ, న ల్లాన్‌చక్రవర్తుల వెంకటప్ర సాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచారు ్యలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**చలికాలంలో వృద్ధులకు లయన్స్‌క్లబ్ చేయూత**

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*

ప్రస్తుత చలికాలంలో చలితో ఇబ్బందులకు గురవుతున్న వృద్ధులను గమనించిన నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు.ఎం.జె.ఎఫ్‌లయన్ డిస్ట్రిక్ట్ జిఎస్టీ కోఆర్డినేటర్ జెల్లా దశరధ విరాళంగా దుప్పట్లు ఇవ్వగా స్థానిక మున్సిపాల్టీపరిధిలో నివాసంలేని నిరుపేదలైన 35మంది వృద్ధులకుదుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగాదాత జెల్లా దశరధ,లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి,జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి,ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డిలు మాట్లాడుతూ నిరుపేదలైన వృద్ధులకు లయన్స్‌క్లబ్ సేవలుచేయడం హర్షించదగ్గ విషయమని లయన్స్‌క్లబ్ నిరుపేదలకుసేవలందించడంలో అగ్రభాగాన ఉంటుందన్నారు.వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం గొప్ప




అవకాశంగా భావిస్తున్నామని క్లబ్‌సేవలను కొనియాడారు.దుప్పట్లు పంపిణీ చేయడం క్లబ్‌కు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌కార్యదర్శి జిలకర రామస్వామి,ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ,కర్రి సూర్యనారాయణరెడ్డి,క ్లబ్‌సభ్యులు లక్ష్మారెడ్డి,రంగారెడ్డి,మాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*



క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు నేరేడుచర్ల పట్టణం,మండలంలో సోమవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు.నేరేడుచర ్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురం,దిర్శించర్ల గ్రామాలతోపాటు అన్నిగ్రా మాల్లో చర ్చలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు.క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి చర్చ్‌లోకి వచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.చర్చిఫాదర్‌లు శా ్యమ్,డేవిడ్,ముప్పాళ్ల కర్ణాకర్,వేముల సాగర్‌రాజులు ఏసు పుట్టుక గురించిబోధించారు.ఆదర్శంగా తీసుకొనిసమాజంలో అందరు సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలని సూచించారు.గృహాలపై స్టార్ బొమ్మలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ దీపాలంకరణ చేశారు.క్రిస్మస్ సందర్భంగా సే ్నహితులకు,బంధువులకు శుభాకాంక్షలు తెలిపి విందును ఏర్పాటు చేశారు.చర్చిలన్నీ సందడిగా కనిపించాయి.

# రెండవ ఏఎన్ఎం ఆశవర్కర్లకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి


*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ బేసిక్ మీద పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంల ఆశవర్కర్ల జీతాలు వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లాకార్య వర్గసభ్యులు,తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు.సోమవారం ఆయన నేరేడుచర్లలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన ్నతోకలిసి మాట్లాడుతూ గత 16సంవత్సరాలుగా పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని,అలాగే 2వ ఏఎన్ఎంలతోపాటు ఆశవర ్కర్లకు ప్రతినెల మొదటి తేదీన జీతాలు అందించాలని,ప్రజలకు క్షే త్రస్థాయిలో వైద్యం అందించాలని,2007సంవత్సరంలో 2వ ఏఎన్ఎంలను ప్రభుత్వం నియమించిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ్ర వైద్య అవసం ాలకు వీరుఎంతగానోఉపయోగపడుతున్నారని,శిశువులకు,గరి ్భణీలకు టీకాలు వేయడంలో,ఆయుష్మాన్ భారత్ కార్డులు జా రీచేయ ుడం లో,పిహెచ్‌సిలో,40రకాల జాతీయకార్యక్రమాల్లోను,32రకాల ఆన్‌లైన్ విదుల్లోను పాలుపంచుకుంటున్నారని,జీతం తక్కువే అయినా రెగ్యులర్‌ఏఎన్ఎంలు చేసే అన్నిరకాల విధులను వీరుకూడా నిర్వ హిస్తు న్నారని,ఆశవర్కర్ జీతం రూ.9వేలు మాత్రమే ఉందని,16 సంవత్సరాలుగా పని చేస్తున్న వారు వృదా ్ధప్యానికి చేరువలో ఉన్నారని,తమ ఉద్యోగాలకు భద్రత కరువైందని,టిఏ,డిఏలు సైతం ఇవ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు

*శాలిగౌరారం 25 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను శాలిగౌరారం అంబే ద్కర్ చౌరస్తా వద్ద పెర్క కొం డారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగు లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌం డేషన్ జిల్లా అధ్యక్షులు తాడోజు



ఆచారి, పెర్కకొండారం మాజీ ఎంపిటిసి తాడోజు జయమ్మ-ఆచారి, జిల్లా నాయకులు పర్వతం వెంకటచారి, గజ్జి రవి, గిరిగాని వీరేందర్, ఈశ్వర్, తోట శ్రీనివాసాచారి, సింగరి శ్రీనివాస్, లక్ష్మణచారి, గుండా కోటీశ్వరయ్య, ఆకవరం శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# బాస అనంతమ్మ మృతిపట్ల సంతాపం

*మన్సూర్‌అలీహుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంకు చెందిన ఆర్ఎంపి గ్రామీణ వైద్యులు బాసా రామారావు మాతృమూర్తి బాసా అనంతమ్మ(77) అనారోగ ్యంతో సోమవారం మృతిచెందగా ఆ ర్ఎంపి,పిఎంపి డివిజన్ అధ ్యక్షులు మన్సూర్‌అలీ,సంఘ సభ ్యులు ఆమె పార్ధీవదేహంపై పూ



లమాలలువేసి ఘనంగా నివా ళులర్పించారు.బాసా రామారావును ఓదార్చి తమ ప్రగాఢసం తాపం,సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసంఘ నాయ కులు పాలోజు బ్రహ్మం,కొండా శ్రీనివాస్,తండు ప్రసాద ్,ఎండి. ఖాజామెయినుద్దీన్.బి.సీతారామరాజు,సిహెచ్.నాగయ్య,గొట్టం హనుమంతు,పి.ప్రకాశ్,ఆత్కూరి శ్రీనివాస్,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన పిఏసిఎస్ చైర్మన్



*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం చైర్మన్ కట్ట గోపాలరావు సోమవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి నివాసగృహంలో నీటిపారుదలశాఖ,పౌరసరఫరాలశాఖమంత్రి నలమాద ఉత్తమకుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరా రు.ఈసందర్భంగా ఉత్తమకు మార్‌రెడ్డి ఆయనకుపార్టీ కండువాకప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరు ్లు,ఎంపిపి శ్రీనివాస్,కాం గ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి,మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ నిజాముద్దీన్,ఎంపిటిసి విజయలక్ష్మి,చల రాఘవయ ్య, రాజు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలను బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో అటల్ బీహార్ వాజ్‌పేయి జన్మదిన కార్యక్రమం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ దేశానికి మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ అందించిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. దేశంలో ప్రోఖ్రన్ అను పరీక్షలు కార్గిల్ యుద్ధం తర్వాత దేశ అభ్యున్నతిని ఇనుమడింపజేశారని అన్నారు. ఈ రెండు అంశాలు ఆయన యొక్క ఉత్తమ అభివృద్ధిని నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్‌దయాళ్, కొండ సోమయ్య, చిర్రబోయిన హనుమంతు, సుభాష్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, నిర్మాల మల్లయ్య, మూల వెంకట్‌రెడ్డి, వేల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని చర్చిలలో సోమవారం యేసుక్రీస్తు జన్మదినమును పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో గల షిలోహు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో మండలంలోని పెళ్లిపాకల, చింతకుంట్ల, జూనుతల, అజ్మాపురం, పాల్వాయి, ముష్టిపల్లి గ్రామాలలోని చర్చిలలో కూడా పాస్టర్ల దైవ వర్తమానంతో క్రీస్తు జన్మదినానికి సంబంధించినటువంటి ప్రవచనాలను తెలుపుతూ ఏసుక్రీస్తు ఈ భూమికి మీదకి దేవుని కుమారునిగా పంపబడి భూమి మీద ఉన్నటువంటి పాపుల రక్షణ కోసం జన్మించారని తెలిపారు. అదేవిధంగా అన్ని చర్చిల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దేవకుమార్, యేకుల సామ్యూల్, సాంసన్, పరమేష్, రవికుమార్, దామోదర్, యాదగిరి, స్టిఫెన్, యేకుల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*శాలిగౌరారం 25 ప్రభాతవార్త*



శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. శాలిగౌరారంలోని ప్రేయర్ పవర్ చర్చిలో ఫాదర్ తాందారి సీమోన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో ఎస్ఐ ఉప్పల సతీష్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ సిఎం.రెడ్డి, కూరం లింగయ్య, వెంకన్న, పుల్లూరి దేవేందర్, నరిగే నర్సింహ, కదారు అంజయ్య, బంటు బీరప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ గుండె ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు విని యోగించుకోవాలని లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉదయం 10 గంటలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో గుండెకు సంబంధించిన ఈసిజి, షుగర్, బిపి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని కవనెంట్ చర్చిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తును ప్రత్యేక ప్రార్థనలతో ఆరాధిస్తూ విద్యుత్ కాంతుల మధ్యలో క్రిస్మస్ వేడుక కేక్‌ను పాస్టర్ ఐరుగు సంసోన్ కట్ చేశారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సంసోన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమమయుడు కనుక అందరూ ప్రేమ కలిగి కులమతాలకు అతీతంగా ప్రజలను వారి పాపముల నుండి విడిపించుటకు ఈ లోకంలో పశువుల పాకలో జన్మించాడని ఆయన పుట్టినరోజును క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రమేష్, ప్రభుదాస్, లింగచారి, కందుకూరి యాదమ్మ, గణేష్, దుర్గప్రసాద్, ప్రవీణ్, నరేష్, ఉమేష్, చందు, పేరాల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ జయంతి

*కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త*



భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పాయ్ జయంతిని కొండమల్లేపల్లి బిజెపి మండల అధ్యక్షులు బొడిగె సాంబ శివగౌడ్ అధ్యక్షతన కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ పాల్గొని వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ దేశ ప్రజలకు సేవలందించి మార్గదర్శిగా నిలిచారని అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, వనం జగదీశ్వర్, కొండమల్లేపల్లి ఎంపిటిసి చెనగోని శివగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జితేందర్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి, నగేష్, సీనియర్ నాయకులు మల్లేష్, అంజినాయక్, బిజెవైఎం నాయకులు భరత్, గోపి, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమాజంలో ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివి

*తుంగతుర్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ 47వ జన్మదిన వేడుకలను ఆరాధ్య ఫౌండేషన్ మండలాధ్యక్షులు అంబటి రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. అంబటి రాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో పేద ప్రజలకు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్‌లు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. . అయినప్పటికి ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పలు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించే రానున్న రోజుల్లో చైర్మన్ అన్ని మండలాల్లో తిరుగుతూ జరిగిన సంఘటనపై మీడియా ముందుకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ సభ్యులు గుగులోతు జైపాల్‌నాయక్, వాసం అభిలాష్, అంబటి ప్రసన్న, శ్రీనివాస్, జయకృష్ణ, రామకృష్ణ, వెంకటేష్, అశోక్, యశ్వంత్, అప్పి, సుమన్, నాగు, మోహన్, సుధాకర్, తల్లాడ శ్రీను, మాశెట్టి వెంకన్న, గట్టు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణతోనే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం సెంటర్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం మనుస్మృతి దహన దివాస్ కంట్రోల్‌తో పనిచేస్తున్న కేంద్ర బిజెపి సర్కార్ రాజ్యాంగం రద్దుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతి ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు బొల్లంపల్లి పాపారావు, సీనియర్ నాయకులు దున్న అచ్చాలు, నర్సింహ్మా, ఎర్రబెల్లి సందీప్, రాములు, కత్తుల నర్సింహ్మా, పోలేపల్లి మహేష్, సురేష్, సిద్ధు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం హైదరాబాద్ రోడ్డులో ఒక బట్టల షాపు ముందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ వచ్చి కింద పడిపోగా స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ వీర బాబు అక్కడికి చేరుకొని అంబులెన్స్‌కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తిని దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచారు. చనిపోయిన వ్యక్తి ఎవరో వివరాలు తెలియాల్సి ఉందని చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఆ వ్యక్తి వివరాల కోసం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో సెల్ నెంబర్ 8712670226 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## మాజీ సీఎల్పీ నేత జానా పరామర్శ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 25:*



జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, చిట్టిపోలు శ్రీనివాస్ మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అమె చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా చిట్టిపోలు యాదగిరి, చిట్టిపోలు శ్రీనివాస్‌లను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, యడవల్లి రంగ సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మిట్ట పల్లి వాసులు, పాంపాటి శ్రీనివాస్, చీదళ్ల లింగయ్య, వీరమళ్ల కృష్ణయ్య, కొత్తమాసు శ్రీనివాస్, బచ్చు సతీష్, చిట్టిపోలు శ్రీనివాస్, కొండూరు వెంకన్న, చిట్టిపోలు కరుణాసాగర్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, వెంకట్‌రాహుల్, ఉన్నం చినవీరయ్య, సత్యం, కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించిన బుసిరెడ్డి పౌండషన్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 25:*



అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన బొమ్మపాల లక్ష్మమ్మ (109) మృతి చెందగా, కుటుంబం అర్థిక ఇబ్బంది ఉన్నందున విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి మంగళవారం అంత్యక్రియల అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్థికంగా ఇబ్బందిపడే నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అహంబ్రహ్మోస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నట్లు తలిపారు. సహాయం కోసం 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*



రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫి మంత్రిగా నియమితులైన నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం వివేరా హోటల్‌కు విచ్చేసిన కోమటిరెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను కలుసుకుని పుష్పగుచ్ఛాలను అందజేసి మంత్రి పదవి చేపట్టడం పట్ల అదే విధంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ రామకృష్ణ మొక్కను అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓ మేడి శ్రీను, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా యెకుల రాజారావు

*దేవరకొండ,25డిసెంబర్,ప్రభాతవార్త:*



డిఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా దేవరకొండ పట్టణానికి చెందిన యెకుల రాజారావు నియమితులయ్యారు. ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ అందజేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానన్నారు. బహుజనులు ఐకనయంగా ఉండి రాజ్యాధికారం సాధించాలన్నారు. సేవలు గుర్తించి ,తనపై విశ్వాసంతో జిల్లా అధ్యక్షుడిగా బాధత్యతలు ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 31న హనుమద్గాయత్రి హోమ ,హోత్సవము

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ హనుమద్గాయత్రి హోమ మహోత్సవము ఈ నెల 31న నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ మరియు ఆలయ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆంజనేయ స్వామి నిత్యకైంకర్యాల అనంతరం హోమము, పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అదే విధంగా కార్యక్రమానికి ఆర్థికంగా, హార్దికంగా సహాయ సహకారాలను అందజేయాలని కోరారు.

## చారిత్రాత్మక చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకం

– ఉత్తమకుమార్‌రెడ్డి

*మఠంపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త*



100ఏళ్ల చరిత్ర కలిగిన శుభవార్త చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ భక్తులను కలవడంఎంతో సంతోషంగా ఉందని నీటిపారుదలశాఖ, పౌరసరఫ రాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమకుమార్‌రెడి ్డఅన్నారు. తాను గతంలో మంత్రిగా ఉన్న సమయంలో క్రిస్టియన్ కమ్యూనిటీ భవనానికి రూ. 50లక్షలు మంజూ రు చేయడం జరిగిందని, అదేవిధంగా స్మశానవాటిక కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని, చర్చ్ అభివృద్ధికోసం తాను ఎంతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం తాను ఏ పదవిలో ఉన్నా శుభవార్తచర్ ్చలో క్రిస్మస్ వేడుకల్ ్లపాల్గొంటున్నానని అన్నారు. కేంద్రంలో ఉన ్నబిజెపి ప్ర భుత్వం మైనార్టీలను చిన్నచూపు చూస్తుందని, పార్లమెంట్‌లో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడంలో అనేక అవాంతరాలు సృష్టిస్తుందని, ఎస్సీలు ఏ మతంలో ఉన్నావారికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని పార ్లమెంట్‌లో కాంగ్రెస్‌పారీ ్టనినాదాన్ని వినిపించడం జరిగిందని అనా ్నరు. తాను ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, తన గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రిస్మస్‌కేక్‌ను కట్‌చేసి క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్ ్చలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్‌ఫాదర్ మార్టిన్ పసల, వివిధ చర్చ్‌ల మతగురువులు, మతకన్యలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక ్య మంజీనాయక్, సాముల శివారెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, చిన ్నపరెడ్డి, బాల్‌రెడ్డి, వల్లపుదాసు మహేష్, కర్నె వెంకటేశ్వర్లు, బచ్చులకూరి బాబు, సక్రునాయక్, సింగారపు సైదులు, చిలక గురవయ్య, యల్లారెడ్డి, హుస్సేన్ తదితరులు పాలొన్నారు.

## యాదయ్యను పరామర్శించిన అలుగుబెల్లి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన పందుల యాదయ్య అనారోగ్యం కారణంగా తలకు శస్త్రచికిత్స చేయించుకుని హైద్రాబాదులోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల మాజి జడ్‌పిటిసి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి సోమవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

*కట్టంగూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



డీసీఎం వాహనాల్లో గుట్టుచప్పుడు కాకుండా, అక్రమంగా తరలిస్తున్న గోవులు సోమవారం కట్టంగూర్ పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు రెండు డీసీఎం వాహనాల్లో గోవులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ దూది రాజు కట్టంగూర్‌లోని నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద వాహనాన్ని తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని పశువుల సంతలో నుండి డీసీఎం వాహనాల్లో 30 ఆవులు, 55 కోడె దూడలు, 5ఎద్దులను కబేళాలకు తరలిస్తున్నట్లు గుర్తించి వాటిని హైదరాబాద్ లోని జియగూడలోని గోశాలకు తరలించారు. డీసీఎం వాహ నాన్ని స్వాదీనం చేసుకొని ఇద్దరి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రారంభం కానున్న ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ

*నూతనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 28/12/23 నుండి 06/12/2024 వరకు గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో బాగంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లడుతూ ప్రతిరోజు తహసిల్దార్ అధ్యక్షతన 2 గ్రామాలు, ఎంపీడీఓ అధ్యక్షతన రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించి ప్రతి కుటుంబం నుండి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ అభివృద్ధి పథకముకై దరఖాస్తులు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన సమూనాలో మాత్రమే దరఖాస్తును లబ్దిదారులు ఆయా గ్రామాలకు కేటాయించిన షెడ్యూలు ప్రకారం తెల్ల రేషన్ కార్డు, ఆదార్ కార్డు జిరాక్స ప్రతాలను దరఖాస్తు ఫామ్‌తో తప్పకుండా జత చేసి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిరా మండల విద్యాదికారి రాములునాయక్, వైద్యాదికారి ఆశ్రిత, వ్యవసాయ అధికారి మురళిబాబు, ఏపిఎం కరుణాకర్, శ్రీరాములు, ఏపీఓ, అంగన్వాడి సూపర్‌వైజర్లు, అన్ని శాఖల ఏఈలు, పశువైద్యాదికారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయాలు అందజేత

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగళ్ల నర్సమ్మ ఆనారోగ్యంతో మృతి చెందగా కుంభం ప్రేమాలత శ్రీనివాస్ రెడ్డి సేవా సమితి సౌజన్యంతో సమకూర్చిన రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓదార్చి పరమార్శించి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఎర్చుల వెంకటేశ్, ఎస్‌కే. రసూల్, పులిపల్పుల రాములు, కట్ట సత్తయ్య, కొలగాని యాదయ్య, కాడిగల్ల రవి, ఏనుగుల నర్సింహ, గాజుల యాదగిరి, ఎంజమోరి నగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం


**నీటిపారుదలశాఖ,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి**

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ప్రభుత వ్ం సబ్సిడి ద్వారా అందిస్తున్న రేషన్ బియ య్ంను బ్లాక్ మార్కెట్‌కు తరలించేవారిపై,రీసైక్లింగ్‌కు పాల్పడేవారిపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతా మని నీటిపారుదలశాఖ,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమకుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో పలు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీలు నిర్వహించి బియ య్ ం,ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పే దలకు రూ.39ల నష్టాన్ని భరిస్తూ రూ.1లకు కిలోబియ్యం అందిస్తున్నామని అన్నారు.తెలంగాణలో 89లక్షల కుటుంబాలకు కుటుంబంలో ఒక్కరికి 6 కి లోల చొప్పున నాణ్యమైన బియ్యాన్ని అందిస్తూ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తుందన్నారు.గత ప్రభుత్వం నిర్వాకం వల్ల సివిల్‌సప్లయ్స్ కా ర్పోరేషన్ రూ. 56వేలకోట్ల అప్పులతోపాటు ప్రస్తుతం రూ.11 వేలకోట్ల నష్టంతో ఉందన్నారు.ప్రతి సంవత్స రం సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ అప్పుల వడ్డీ భారమే రూ.3వేలకోట్లు ఉందన్నారు.రైస్ మిల్లర్ల దగ్గర గత ప్రభుత్వ ం రూ.22వేల కోట్ల ధాన్యం నిల్వలు ఉంచడంపట్ల ప్రభుత్వం త్వరలో సమీక్ష జరు పుతుందన్నారు.సివిల్ సప్లయ్‌శాఖ ధాన్యం సేకరణ విధానాన్ని,రేషన్ వ్యవస్థను సమగ్రంగా రూపొందించి వాటిని మెరుగుపరిచే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.పేదలకు అందించే సంక్షేమపథకాలలో



అవినీతికి పాల్పడే వ్యక్తులు,అధికారులపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరుహామీలను అమలుచేయడంతోపాటు రాష్ట్ర సమగ్రాబివృద్ధికి చర్యలు చేపడుతూ అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం కలి ్ప స్తామన్నారు.మంత్రి వెంట నాయకులు యరగాని నాగన్నగౌడ్,తన్నీరు మల్లికార్జున్,కోతి సంపత్‌రెడ్డి, తేజావత్ రాజానాయక్,లచ్చుమళ్ల నాగేశ్వరరావు,సైదు లునాయక్,కోలపూడి యోహాన్,వెలిదండ వీరారెడ్డి,సుంకరి శివరాంయాదవ్,రాజునాయక్,జెఎస్‌డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామవతారంలో దర్శనమిచ్చిన యాదాద్రీశుడు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయంలో అధ్యయనోత్స వాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ స్వామివారు సోమవారం ఉదయం ఆలయ మాడవీధుల్లో శ్రీరామవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరిగి సాయంకాలం శ్రీ స్వామివారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇట్టి అలంకార సేవ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి రామకృష్ణ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త, డీఈఓ, ఆలయ ఏఈఓ, ఆలయ సిబ్బంది, మతపర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపి డాక్టర్ల సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే

**రాష్ట్ర రోడ్డు,భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



నల్లగొండ అర్బన్, డిసెంబర్ 25,ప్రభాతవార్త: ఆర్‌ఎంపి డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే బాధ్యత తానే స్వీకరిస్తారని ప్రజా పాలనను ప్రజలకు వద్దకు తీసుకువెళ్ళేలా ఆర్‌ఎంపి డాక్టర్లు కృషి చేయాలని రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపేర్కొన్నారు. సోమవారం అద్దంకి బైపాస్ మిర్యాలగూడ రోడ్‌లో గల గ్రామీణ సుశ్రుత వైద్యుల సంఘం భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 17వ వార్షికోత్స వ మహాసభకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన రావడానికి మద్దతు ఇచ్చిన ఆర్‌ఎంపి డాక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌ఎంపి డాక్టర్ల ప్రాముఖ్యతను గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైనవి అని అన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్యం అందించడంతోపాటు ముఖ్యంగా డెలివరీలు,పాముకాటు, తీవ్ర జ్వరాల బారిన పడిన రోగులలకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పద్ద ఆసుపత్రులకు సిఫారసు చేస్తారని అన్నారు. గ్రామీణసంస్థ వైద్య సంఘ భవన పునర్నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని అందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు.

అంతేగాక రిటైర్డ్ ఆర్‌ఎంపిలకు పదివేల స్టైపండ్ హెల్త్‌కార్డు ఇల్లు లేనివారికి ఇల్లుమంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన మా ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఆర్టీసిలో ఫ్రి బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అదేకాక ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఐదు లక్షల నుండి రూ. 10లక్షల వరకుపెంచి పేద ప్రజలకు వైద్యం అందేలా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ మొదలగు పథకాలను సంపూర్ణంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 28నుండి జనవరి 6వ తేది వరకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. మా ప్రభుత్వము రచ్చబండ పెట్టి ప్రజలకు పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండని తన సొంత ఇల్లులా భావిస్తున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరము గ్రామీణ సుశృత వైద్యుల సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ అనిమల్ల కొండల్‌రావు, జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాస రాజు, ప్రధానకార్యదర్శి గోగిరెడ్డి నరసింహరెడ్డి,రాష్ట్రప్రతినిధులు నేతి రాజేశ్వర్‌రావు, పొనుగోటి హనుమంతరావు, దాసోజు సత్యనారాయణ చారి, తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహాయం అభినందనీయం : డీఎస్‌పీ వెంకటగిరి



**హాలియా, ప్రభాతవార్త :** దాతల సహకారంతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మిర్యాలగూడ డీఎస్‌పీ వెంకటగిరి అన్నారు. అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో స్థల దాత కందుల సరోజనమ్మ జ్ఞాపకార్థం భర్త కందుల నారాయణరెడ్డి, దివంగత నేత సక్రునాయక్ కుమారుడు శ్రీధర్ 1,50,000, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో 4,82,000 రూపాయలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను డీఎస్‌పీ ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామస్థుల దాహ్హాని తీర్చేందుకు ఉద్యోగస్తులంతా కలిసి విరాళాలు సేకరించి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. అనంతరం దాతలు కందుల నారాయణ రెడ్డి, శ్రీధర్, కిరణ్, ఉద్యోగులను డీఎస్‌పీ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్.ఐ. శోభన్‌బాబు, కందుల రాజేందర్‌రెడ్డి, కందుల మధన్‌రెడ్డి, దీప్లా, ఎమ్.జగన్‌నాయక్, వై. రాంబాబు, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

# బెల్ట్‌షాప్‌ల నిర్వాహకులపై కేసులకు వెనుకాడొద్దు

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**మునుగోడు డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో బెల్ ్టషాపుల మూసివేతపై మునుగోడు మండలకేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రొహిబిషన్‌అండ్ ఎకై ్సజ్‌శాఖ అధికారులతో ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా బెల్ట్‌షాప్‌ల మూసివేత బాధ్యత దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.బెల్ ్టషాప్ యజమానులు విననిపక్షంలో కేసులు నమోదుచేయడానికి వెనుకాడవ ద్దని అన్నారు.అధికారులకు అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈసమావేశానికి ప్రొహిబిషన్‌అండ్ ఎకై ్సజ్‌శాఖ సిఐలు,ఎస్ఐలు,కానిస్టేబుల్స్ తదితరులు హాజరయ్యారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ

**60 వేలు నగదు, 19 తులాల బంగారం అపహరణ**

నిడమనూరు, డిసెంబరు 25, ప్రభాతవార్తః తాళం వేసిన ఇంట్లో చోరికి పాల్పడిన సంఘటన నల్లగొండ జిల్లా మండల పరిధిలోని వెంకటనగర్‌లో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్‌నగర్‌కు చెందిన కంటిపూడి సత్యనారాయణ అనే వ్యక్తి ఈ నెల 22న ఇంటికి తాళం వేసి తన కుటుంబంలో కలిసి గోవా టూర్‌కి వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున తిరిగి ఇంటికి వచ్చే సరికి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాని పగలగొట్టి అందులో ఉన్న రూ. 60 వేల నగదు, 19 తులాల బంగారాన్ని దొంగలు చోరీ చేసినట్లు గుర్తించాడు. వెంటనే అయన నిడమనూరు పోలీసులకు సమాచారం అందించారు. మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి,గోపాల్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి అధారాలను సేకరిస్తున్నారు. బాధితులు సత్యనారాయణ మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

